సాక్షి 24|7
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం 7-1-2018



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

అందరిలోనూ
సంతోషం

24 గంటల కరెంట్ ఘనత సీఎం కేసీఆర్‌దే..

- విద్యుత్ ఉద్యోగులకు అభినందనలు
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి
- విద్యుత్‌పై జెడ్పీ సర్వసభ్య సమావేశంలో చర్చ
- కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం
- సభ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చిన సభ్యులు
- ఎంపీ సీతారాంనాయక్, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం

హన్మకొండ: వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడంపై అన్ని పక్షాలు, అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. 24 గంటల కరెంట్ సరఫరా ఘనత సీఎం కేసీఆర్‌దేనని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండలోని జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన జెడ్పీ సమావేశాల్లో

- మిగతా 3లో▶

వీకెండ్
మనసున్న మారాజులు



ఏ దేశంలో ఉన్నా జన్మభూమిపై మమకారం వదులుకోలేదు.. కష్టాల్లో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ ఆదుకుంటు న్నారు ప్రవాస భారతీయులు. పుట్టి పెరిగిన ఊరి అభివృద్ధికి ఇతోధికంగా సహకారం అందిస్తూ మనసున్న మారాజులుగా కీర్తిగడిస్తున్నారు.

- వివరాలు 7,8,9,10లో▶

గ్రామాలకు మహర్దశ

- పంచాయతీలకు నేరుగా నిధుల మంజూరు
- జనాభా ప్రాతిపదికన వచ్చే బడ్జెట్‌లో కేటాయింపు
- ప్రభుత్వ నిర్ణయంతో పల్లెల్లో అభివృద్ధి పరుగులు



వెంకటాపురం(ఎం): గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. జనాభా ప్రాతిపదికన ఒక్కో పంచాయతీకి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు నేరుగా నిధులు విడుదల చేసేందుకు

- మిగతా 2లో▶

'భగీరథ' పనులు పూర్తి చేయాలి

- ఈనెల 26న ట్రయల్ రన్ నిర్వహించాల్సిందే..
- భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

- వివరాలు 2లో▶



తరలిన చేనేత, జౌళి శాఖ కార్యాలయం

- వరంగల్ రూరల్ జిల్లాలో కొనసాగింపు
- కుంటు పడనున్న చేనేత రంగం



ప్రగతి భవనంలోని కార్యాలయం (ఫైల్)

కోల్‌బెల్ట్: కొత్త జిల్లాల ఏర్పాటుతో చేనేత రంగం ముందుకు వెళ్తుందని భావించిన చేనేత కార్మికుల ఆశలు అడియాసలయ్యాయి. నాడు సబ్సిడీలు, ఇతర పనుల నిమిత్తం వరంగల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలోని ప్రగతి భవనంలో ఉన్న చేనేత, జౌళి శాఖ సహాయ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని వరంగల్ రూరల్ జిల్లాకు తరలించారు. ఆ కార్యాలయంలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కార్యకలాపాలు కొనసాగించేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వరంగల్ నగర శివారులో టెక్స్‌టెల్స్ పార్కును ఏర్పాటు చేస్తున్న క్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయాన్ని ఎత్తివేసినట్లు అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో 9 సహకార సంఘాలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 9 సహకార సంఘాలు పని చేస్తున్నాయి. జిల్లాలో 20 శాతం యారన్ సబ్సిబీ, పావలా వడ్డీ పథకం, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుంచి క్యాష్ క్రెడిట్ రుణాలు, ప్రధాన మంత్రి ముద్ర పథకం కింద చేనేత రుణాలను 101 మంది కార్మికులకు మంజూరు చేయారు. అంతేకాకుండా మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన కింద ఇప్పటి వరకు 500 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రతిపాదించారు. ఇప్పటి వరకు 389 మందికి బీమా సౌకర్యం కల్పించారు. జిల్లాలో 834 మంది కార్మికులకు నెలకు రూ. 8.34 లక్షల ఆసరా పింఛన్లను పంపిణీ చేస్తున్నారు.

జిల్లాలో అనేక మంది కార్మికులు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా టస్సర్ తయారు చేయటంలో జిల్లాలోని మహదేవపూర్ ముందున్నది. చేనేత రంగం అభివృద్ధికి నిధులు కేటాయించటంతోపాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. కానీ, కార్యాలయాన్ని తరలించడం ఎంతవరకు సమంజసమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రూరల్ జిల్లాకు తరలించిన జిల్లా చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని తిరిగి జిల్లా కేంద్రానికి మార్చాలని చేనేత కార్మికులు కోరుతున్నారు.


కార్యాలయాన్ని ఎత్తివేయడం సరికాదు



కొత్తగా ఏర్పడిన జిల్లాతో ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని చేనేత కార్మికులు ఎంతో ఆశపడ్డారు. చేనేత రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని ప్రకటిస్తున్న ప్రభుత్వం చేతల్లో అమలు చేయడం లేదనడానికి కార్యాలయ తరలింపే నిదర్శనం. తక్షణమే తరలించిన కార్యాలయాన్ని మార్చకుంటే ఆందోళనలు చేస్తాం.

– బీమనాధుని సత్యనారాయణ, తెలంగాణ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు

సొసైటీలు తక్కువగా ఉన్నందుకే..



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా సొసైటీలు ఉన్నన్నందున వరంగల్ రూరల్‌లో విలీనం చేస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కార్యాలయాన్ని సైతం మార్చాం. రూరల్ జిల్లాలో ఎక్కువగా సొసైటీలు ఉండడంపాటు ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్కును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండడంతో కార్యాలయాన్ని తరలించాం.

– రమేష్, ఏడీఈ, జేనేత జౌళి శాఖ

గ్రామాలకు మహర్దశ

▶మొదటిపేజీ తరువాయి

రానున్న బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నట్లు ఇటీవల జరిగిన అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఇందుకోసం పంచాయతీరాజ్ చట్టంలో మార్పులు చేయనున్నారు. దీంతో సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించనున్నాయి.

జిల్లాలో 274 గ్రామాలు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 మండలాల పరిధిలో 274 గ్రామపంచాయతీలున్నాయి. జిల్లాలో 6,54,296 జనాభా ఉండగా..పురుషులు 3,25,024, మహిళలు 3,29,272 మంది ఉన్నారు. జిల్లాలో 274 గ్రామపంచాయతీలతో పాటు 500 జనాభా దాటిన గ్రామాలు, తండాలను కలిపి మరో 162 గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. మండల పరిషత్ ద్వారా కేటాయించిన నిధులతో గ్రామాల అభివృద్ధి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉంది. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నుంచి ప్రతి ఏటా 14వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్ఎఫ్‌సీ (స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్) నిధులు మాత్రమే వస్తున్నాయి. ఈ నిధులు సరిపోక గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. ఏళ్లు గడుస్తున్నా చాలా గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదు.

జనాభా ప్రాతిపదికన నిధులు

జనాభా ప్రాతిపదికన ఒక్కో పంచాయతీకి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు నిధులు ఇవ్వనున్నారు. పంచాయతీలకే నేరుగా నిధులు కేటాయిస్తే ఆయా గ్రామాల సర్పంచ్‌లు సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

గ్రామాల్లో ఇవీ సమస్యలు..

గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రజలకు తాగునీటి వసతితోపాటు డ్రెయినేజీ, అంతర్గత రహదారులు, వీధి దీపాలకు నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. వేసవి కాలం వచ్చిందంటే నీటికోసం వ్యవసాయబోర్లను ఆశ్రయిస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురురునీరు రోడ్లపైనే ప్రవహించి వీధులన్నీ కంపుకొడుతున్నాయి. సద్దుల బతుకమ్మ పం డుగకు తప్ప అనేక గ్రామాల్లో ఇప్పటివరకు వీధి దీపాలు వెలిగిన దాఖలాలు లేవు. ప్రభుత్వం నేరుగా నిధులు కేటాయిస్తే గ్రామాలు అభివృద్ధి చెందనున్నాయి.

సమస్యలు పరిష్కారమవుతాయి..



సర్పంచ్‌గా ఎన్నికై నాలుగేళ్లు దాటినా నిధుల కొరత కారణంగా గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఎస్ఎఫ్‌సీ, టీఎఫ్‌సీ నిధులు తాగునీటికే సక్రమంగా సరిపోవడం లేదు. పన్నుల వసూళ్ల ద్వారా వచ్చిన డబ్బులు గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలకు ఇస్తున్నాం. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నేరుగా నిధులు కేటాయించి ఖర్చు చేసే బాధ్యతను సర్పంచ్‌లకు అప్పగిస్తే గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించవచ్చు.

– మహ్మద్‌రహీమొద్దీన్, వెంకటాపురం గ్రామ సర్పంచ్

ఐక్యంగా ఉద్యమించాలి

టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పులుగుజ్జు వెంకన్న


రంగాపురంలో మాట్లాడుతున్న వెంకన్న

గోవిందరావుపేట: నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పులుగుజ్జు వెంకన్న అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో టీమాస్ గ్రామ కమిటీల ఎన్నికను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబీసీలు సంచార జాతుల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల పర్యటనలో అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని, వాటిని ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. బుస్సాపూర్‌లో సభ్యులుగా కన్నె సాంబయ్య, ఊసం సదయ్య, చిడెం రజిత, మహేందర్, సోమలగడ్డ సభ్యులుగా తాత్ర నాగమణి, ఆకుల స్వరూప, మహేందర్, ఆకుల శ్రీను, లక్నవరం సభ్యులుగా నిడుమోలు భిక్షపతి, సాయిబాబు, సౌజన్య, కృష్ణారావు, ఏనుగు శేఖర్, వెంకన్నను ఎన్నుకున్నారు.

'భగీరథ' పనులు పూర్తి చేయాలి

మరిపెడ: మిషన్ భగీరథ పనులను గడువులోగా పూర్తి చేసి ఈనెల 26 గణతంత్ర దినోత్సవం రోజున ట్రయల్ రన్ చేయాలని భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం ఎదళ్లగుట్ట వద్ద కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులపై శనివారం చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితోపాటు ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రటరీ స్మితా సబర్వాల్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంత వరకు దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేపట్టని పథకాన్ని మన సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టారని అన్నారు. రాష్ట్రంలో 24 వేల పై చిలుకు గ్రామాలకు శుద్ధిచేసిన నీరు అందించాలనే లక్ష్యంతో ఈ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారని, ఈ పనులు శరవేగంగా పూర్యయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు.

అబ్బాయిపాలెం నుంచి ఆరు నియోజకవర్గాలకు...

అబ్బాయిపాలెం నుంచి పాలకుర్తి, ములుగు, మహబూబాబాద్, నర్సంపేట, డోర్నకల్‌తోపాటు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి నీటిని అందించనున్నట్లు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకు రూ.1,700 కోట్లు ఖర్చు అంచనా వేసినట్లు తెలిపారు. అయితే అన్నింకంటే ముందుగా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, నర్సింహుల పేట, కురవి, డోర్నకల్ మండలాలకు ఈనెల 15 వరకు మిషన్ భగీరథ నీరందుతుందన్నారు. ఎదళ్లగుట్ట వద్ద జరుగుతున్న పనులు దాదాపు పూర్తయినట్లు తెలిపారు. ఇక గ్రామాల్లో ఏర్పాటు చేయాల్సిన పైపు లైన్ పనులు 25 శాతం మాత్రమే మిగిలి ఉన్నాయని, అవి వారం రోజుల్లో పూర్తవుతాయన్నారు.


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ప్రశాంత్‌రెడ్డి

అధికారులపై మండిపాటు...

బొడ్లాడ వద్ద జరుగుతున్న పనుల్లో జరుగుతున్న జాప్యంపై ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కావద్దని హెచ్చరించారు. అలాగే పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న పనులు ఈనెల 8 వరకు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్, ధర్మసాగర్, జనగామలో జనవరి 30వ తేదీలోగా పూర్తవుతాయని, అయితే ఇక్కడ పైపులైన్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని ఇది సహించే విషయం కాదని చైర్మన్ మందలించారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే వేరే వారిని పెట్టుకుని పనులు చేయించుకుంటామని పరోక్షంగా హెచ్చరించారు. ఇక ఏటూరునాగారం వద్ద జరుగుతున్న పనుల్లో ఎలక్ట్రో మెకానిక్ వర్క్స్ ఇంత వరకు ప్రారంభం కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు ఈనెల 15 వరకు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు, అధికారులు చెప్పారు. జనగామ 180 ఇంట్రా విలేజ్‌లో పనులు కావాల్సి ఉందన్నారు. యాదాద్రిలో 569 పనులకు 207 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇవన్నీ ఈ నెల 20 వరకు పూర్తిచేస్తామని సమీక్షలో వెల్లడించారు.

ఏ రోజు నివేదిక ఆ రోజు ఇవ్వాలి...

ఈనెల 26న మిషన్ భగరీథ ట్రయల్ రన్ చేయాల్సిందేనని సీఎం కార్యాలయం సెక్రటరీ స్మితా సబర్వాల్ అన్నారు. కొంత మంది అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అది సరైందని పద్ధతి కాదన్నారు. అధికారులు సమన్వయంగా పనిచేయాలని ఆమె సూచించారు. ప్రతి రోజు 24 గంటలు పనిచేసి గడువులోగా పనులు పూర్తిచేయాలని చెప్పారు. రేపటి లోగా ఎప్పటి వరకు పనులు పూర్తి చేస్తారో నివేదిక తీసుకోవాలని సీఎంసీ సురేంద్రరెడ్డికి సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పనులను గడువులోగా పూర్తి కాకుంటే నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీక్షలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్, ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేశ్వర్, జనగామ ఇన్‌చార్జి కలెక్టర్ అనితా రాంచంద్రన్, మహబూబాబాద్ జిల్లా జేసీ దామోదర్ రెడ్డి, గుడిపుడి నవీన్, డీఎస్ రవిచంద్ర, మిషన్ భగీరథ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, మెగా కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

అధికారులకు స్వాగతం...

మండల కేంద్రం శివారులోని ఎస్సీ గురుకులం సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలంలో భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రటరీ స్మితా సబర్వాల్ దిగారు. వారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్, గ్రంథాలయ చైర్మెన్ గుడిపుడి నవీన్ ఇతర నాయకులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

అందరిలోనూ సంతోషం

▶మొదటిపేజీ తరువాయి

విద్యుత్‌పైనే ఆందోళనలు జరిగేవన్నారు. ఎండిన పంటలు తీసుకొచ్చి ప్రదర్శించే వారమని, కలెక్టరేట్లు, సబ్‌స్టేషన్లను ముట్టడించే వాళ్లమని గుర్తు చేశారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ విద్యుత్ వెలుగులు విరజిమ్మిం పజేస్తున్నారని కొనియాడారు. 24 గంటల విద్యుత్ సరఫరాలో మెరుగైన పనితీరును కనబరచిన విద్యుత్ ఉద్యోగులు అభినందనీయులన్నారు.

గతంలో విద్యుత్ సమస్యనే ప్రధాన ఎజెండా : ఎర్రబెల్లి

తాము పదేళ్ల ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ సమస్యపైనే ధర్నాలు చేసే వారమని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జెడ్పీ మీటింగుల్లో విద్యుత్ సమస్య ప్రధాన ఎజెండాగా మారేదన్నారు. గతానికి భిన్నంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించుకోవాలన్నారు.

సమైక్య రాష్ట్రంలో ఇబ్బందులే : బోడకుంటి

సమైక్య రాష్ట్రంలో రాత్రి పూట కరెంట్‌తో పాముకాటుకు గురై రైతులు మరణించిన సంఘటనలు చూశామని శాసన మండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు చెప్పారు. సీఎం కేసీఆర్ రైతుల ఇబ్బందులు గుర్తించి 24 గంటలు విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.

ప్రతి ఎకరాకూ సాగునీరు : పసునూరి

గోదావరి, కృష్ణా నదులున్నా.. ఇందులోని నీటిని వాడుకోలేని దుస్థితి మనదని ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. ఈ నీటిని వాడుకునేలా సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారన్నారు. త్వరలో ప్రతి ఎకరాకు సాగునీరు అందనుందన్నారు.

శాఖల వారీగా..

పశుసంవర్ధక: ఖానాపురం మండలంలో 12 యూనిట్లు రీసైక్లింగ్‌కు గురయ్యాయని ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. దళారులతో కలిసి అధికారులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై రూరల్ జిల్లా అధికారి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రీసైక్లింగ్‌కు పాల్పడిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. యూనిట్లు పూర్తి చేయాలనే తొందరలో ఏ గొర్రెలు పడితే అవి తెస్తున్నారని, ఆరోగ్యంగా లేని గొర్రెలు ఇక్కడికి రాగానే మృతి చెందుతున్నారని రవీందర్ వివరించారు. జెడ్పీ వైస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు మాట్లాడుతూ గొర్రెలు రీసైక్లింగ్ అవుతున్న కర్నూలు చెక్‌పోస్టు వద్ద ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. దీనిపై కడియం మాట్లాడుతూ కొనుగోలులో అక్రమాలు, అవకతవకలు, ఆరోపణలకు తావివ్వరాదనే లబ్ధిదారులను స్వయంగా కొనుగోలుకు పంపుతున్నామన్నారు. చనిపోయిన గొర్రెలకు బీమా పరిహారం రావడం లేదని కొందరు సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా.. చనిపోయిన గొర్రె ఫొటో పంపిస్తే తప్పనిసరిగా బీమా వస్తుందని కలెక్టర్ అమ్రపాలి తెలిపారు.

విద్యుత్ : దీన్‌దయాల్ ఉపాధ్యాయ యోజనలో ఎంత మందికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చారు.. ఏయే పనులు చేశారు.. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం విద్యుత్ బిల్లులు మాఫీ చేసినట్లు చెప్పారా.. అని ఎంపీ సీతారాంనాయక్ ప్రశ్నించగా.. అధికారుల నుంచి సరైన సమా ధానం రాలేదు. గ్రామాలు, పొలాల్లో చాలా చోట్ల లూజు వైర్లు ఉన్నాయని, వేలాడుతుండడంతో విద్యుదాఘాతానికి గురై చని పోతున్నారని ఆత్మకూర్ జెడ్పీటీసీ సభ్యుడు లేతాకుల సంజీవరెడ్డితోపాటు పలువురు జెడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ లైన్ల తొలగింపుపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వాటితో ప్రమాదం అని తెలిసినా పట్టించుకోవడం లేదన్నారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి శ్రీహరి.. సంక్రాంతి తర్వాత ప్రజాప్రతిధులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలపై చర్చించాలని అధికారులకు సూచించారు.

వ్యవసాయం: వ్యవసాయశాఖ కేవలం పెద్ద ట్రాక్టర్ల పంపిణీకే పరిమితమైందని, చిన్న రైతులకు ఉపయోగపడే పరికరాలను ఎందుకు సరఫరా చేయడం లేదని లింగాలఘన్‌పూర్ జెడ్పీటీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి ప్రశ్నించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి విడిపోయి సిద్దిపేటలో కలిసిన మద్దూరు, చేర్యాల మండలాలను ఆ జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని మద్దూరు జెడ్పీటీసీ సభ్యురాలు పద్మ సభ దృష్టికి తీసుకువచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు లేఖ రాస్తామని, సమావేశానికి రాని అధికారులు మెమోలు ఇవ్వనున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ సమాధానమిచ్చారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి, జనగామ జాయింట్ కలెక్టర్ వనజా దేవి, ట్రైనీ కలెక్టర్ సంతోష్ బాదావత్, డిప్యూటీ సీఈఓ అనిల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీతారాం వర్సెస్ కాంగ్రెస్ సభ్యులు

పశుసంవర్ధక శాఖపై చర్చ జరుగుతుండగా సభలో కొంత వేడి పుట్టింది. గొర్రెల పంపిణీ పథకానికి సంబంధించి రీ సైక్లింగ్ జరుగుతున్న తీరును కడియం శ్రీహరికి ఖానాపూర్ ఎంపీపీ రవీందర్‌రావు వివరిస్తుండగా ఎంపీ సీతారాంనాయక్ అడ్డుకున్నారు. తాను జరుగుతున్న తీరును మాత్రమే వివరిస్తున్నానని రవీందర్‌రావు అనగా.. ఎంపీ సీతారాంనాయక్ కల్పించుకుని ప్రభుత్వం చక్కటి పథ కాన్ని అమలు చేస్తోందని, కాంగ్రెస్ సభ్యులు కావాలనే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మూల గుండ్ల వెంకన్న జోక్యం చేసుకుని ఎంపీ మాట్లాడుతున్న తీరును తప్పుబట్టారు. ఈ క్రమంలో ఎంపీ, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది.


వాగ్వాదానికి దిగిన ఎంపీ సీతారాంనాయక్, కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్ మూలగుండ్ల వెంకన్న

- సభ ప్రారంభం కాగానే.. జనవరి ఒకటి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జెడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ తీర్మానం ప్రవేశపెట్టగా.. సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సీఎం కేసీఆర్‌కు కాంగ్రెస్, టీఆర్ఎస్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్లు మూలగుండ్ల వెంకన్న, సకినాల శోభన్ కృతజ్ఞతలు తెలిపారు.
- ఈజీఎస్ కింద జెడ్పీ, మండల పరిషత్ నిధులు రూ.18 కోట్లకుగాను మ్యాచింగ్ గ్రాంట్ కావాలని.. ఈ మేరకు ప్రత్యేక నియోజక అభివృద్ధి నిధుల నుంచి కేటాయించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పద్మ, సీఈఓ విజయ్‌గోపాల్ కోరగా రూ.1.80 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రకటించారు.
- పంటలకు ఏయే ఎరువులు, ఎప్పుడు వాడాలో రైతు కంటే కూలీకే ఎక్కువ తెలుసని కడియం శ్రీహరి అన్నారు. తనకు వ్యవసాయం లేదని.. అయినా తనకు ఎరువుల గురించి తెలుసని, కూలీ పని చేసినందునే తెలిసిందన్నారు. రైతు సమన్వయ సమితిల్లో రైతులు కాని వారు ఉన్నారని.. వారికి ఏ ఎరువంటే ఏమిటో తెలియదంటూ ఆత్మకూర్ జెడ్పీటీసీ సంజీవరెడ్డి అడిగిన ప్రశ్నకు కడియం ఈ విధంగా స్పందించారు.

ములుగు జిల్లాను అడ్డుకున్న ఎంపీ

- జిల్లా సాధన సమితి అధ్యక్షుడు భిక్షపతిగౌడ్

ములుగు: ములుగును జిల్లా కాకుండా అడ్డుకున్నది మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయకేనని ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతిగౌడ్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం విద్యార్థులకు ములుగు జిల్లా ఆవశ్యకతపై ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతిగౌడ్ మాట్లాడుతూ ములుగు ప్రజల మనోభావాలను గుర్తించలేదన్నారు. ఇప్పుడు మేడారంను జాతీయ పండుగగా గుర్తించాలని పార్లమెంట్‌లో ప్రస్తావించి కపట ప్రేమను చూపిస్తున్నారని ఆరోపించారు. ఎంపీ సీతారాంనాయక్‌కు చిత్తశుద్ధి ఉంటే జరుగనున్న మేడారం మహా జాతర సమయంలోనైనా సీఎం కేసీఆర్‌ను రప్పించి అమ్మల సన్నిధిలో జిల్లా ప్రకటన చేయించాలన్నారు. లేని పక్షంలో జాతరకు వచ్చే మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీను, విజయ్, రమేశ్, దాస్, వాసు పాల్గొన్నారు.

సాగు నీరందించాలి

- అప్పం కిషన్

భూపాలపల్లి అర్బన్: రైతుల పంటలకు సాగు నీరు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వడంతో ఎవరికీ ప్రయోజనం చేకూరదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో వరి పంటకు తెగుళ్లు, పత్తి పంటలకు గులాబీ పురుగు పట్టి, మిర్చి పంటలకు వైరస్ సోకి రైతులు అన్ని విధాలుగా నష్టపోయారన్నారు. ఈ రబీ సీజన్‌లోనైన ప్రభుత్వం జిల్లాలోని ప్రధాన చెరువులు, సరస్సు క్రింద, గోదావరి పరివాహక ప్రాంతల్లోని వరి పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత రైతుల పంటలను ఎండపెడుతూ జిల్లాలోని దేవాదుల ద్వారా గోదావరి నీటిని ఇతర సదూర ప్రాంతాలకు తరలించుకు పోవడం సరైనది కాదని, ఎస్సారెస్పీకి మళ్లించాలన్నారు. ఈ సమావేశంలో మహేందర్, రాజు, రవీందర్, నారాయణ, సతీష్, వినయ్‌లు పాల్గొన్నారు.

నల్లబెల్లం, పటిక పట్టివేత

పరకాల: అక్రమంగా తరలిస్తున్న 1710 కిలోల నల్లబెల్లంతోపాటు 600 కిలోల పటికను వరంగల్ రూరల్ జిల్లా పరకాల పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. టీఎస్ 177టీ 0540 బొలెరో, ఎపీ02 ఏఈ 9471 నంబర్ కలిగిరన ఇండికా వాహనాల్లో నల్లబెల్లంతోపాటు పటికను నిజామాబాద్ నుంచి భూపాపల్లికి తరలిస్తుండగా నాగారం క్రాస్ వద్ద పట్టుకున్నామని, వాటి విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో గణపురానికి చెందిన ధరమ్ రమేష్, ఈర్ల రాజ్‌కుమార్, భూపాలపల్లికి చెందిన, గున్నాల రఘుపాల్, అశోక్‌ను అరెస్టు చేశామని,ఆంజనేయులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

ఆందోళనలకు సిద్ధం

కళ్యాణకట్ట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్


సమావేశంలో పాల్గొన్న నాయీ బ్రాహ్మణ నాయకులు

గోవిందరావుపేట: మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో తలనీలాల ఆదాయంలో తమ వాటాను వెంటనే తేల్చాలని, లేకపోతే ఆందోళనలకు సిద్ధమని కళ్యాణకట్టల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల రవీందర్ హెచ్చరించారు. శనివారం మండలంలోని పస్రా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో డివిజన్ అధ్యక్షుడు జంపాల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2004లో అధికారులు చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. జాతర ఈఓ, చైర్మన్, మంత్రులు, కలెక్టర్ ఇలా ప్రతి ఒక్కరికి తమ సమస్యపై వినతి పత్రాలు అందించామన్నారు. 10వ తేదీలోగా సమస్య పరిష్కారానికి జాతర ఈఓ, చైర్మన్‌లు కృషి చేయాలని, లేదంటే మరోసారి దీక్షలకు దిగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. నాయకులు సత్యనారాయణ, యాదగిరి, ప్రభాకర్, కోటేశ్వర్, కుమార్, రవి, రాంచందర్, శ్రీనివాస్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతులతో అధికోత్పత్తి

మండల వ్యవసాయాధికారి సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి

టేకుమట్ల: వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులతో అధికోత్పత్తి సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి సీహెచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని గుమ్మడవెల్లిలో బట్టల మొగిళి గత రెండు సంవత్సరాలుగా డ్రమ్ సీడర్‌ను ఉపయోగించి వరి విత్తనాలను విత్తుకుంటూ అధిక దిగుబడిని సాధిస్తున్నారని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాహుల్, అభినయ్, ప్రశాంత్, లరుణ్, రైతులు పాల్గొన్నారు.

సాగు విధానం..

మొదట నేలను రెండు సార్లు దమ్ము చేశాక, నేలను సమానం చేసుకుని విత్తనాలను 24 గంటల పాటు నానబెట్టాలి. 24 గంటలు మండె కట్టిన మరుసటి రోజు విత్తనానికి 10 గ్రాముల సుడోమోనాస్, 3 గ్రాముల కార్బండిజంతో విత్తన శుద్ధి చేసుకోవాలి. అనంతరం డ్రమ్ సీడర్ పరికరంతో విత్తనాలను విత్తుకోవడాలి. ఈ పరికరంతో సాలుకు 20 సెంటీమీటర్ల దూరంలో ఒకేసారి 8 వరుసల్లో విత్తనాలను విత్తుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.


డ్రమ్ సీడర్ సహాయంతో వరి విత్తనాలు విత్తుతున్న రైతు

లాభాలు..

- సంప్రదాయ పద్ధతి (నాటు వేయడం) కంటే తక్కువ విత్తనం అవసరం ఉంటుంది.
- నాటు వేసే ఖర్చు తగ్గుతుంది.
- మొక్కలకు చీడపీడల బాధ తగ్గడంతో సూర్యరశ్మి మొక్కలకు అధికంగా అందుతుంది.
- క్రిమి సంహారక మందుల పిచికారీ చేయుటలో అనుకూలంగా ఉంటుంది.

ఆదివారం | జనవరి | 7 | 2018 సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు–	ఖాళీ లేవు
రూ.50 గదులు–	ఖాళీ లేవు
రూ.100 గదులు–	ఖాళీ లేవు
రూ.500 గదులు–	ఖాళీ లేవు
సేవలు	
సహస్ర దీపాలంకరణ–	ఖాళీ లేవు
వసంతోత్సవం–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం–	ఖాళీ లేవు

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
విజయమసూరి(పాతవి)	1725	1725
ఎంటీయూ1010	1675	1675
ఎంటీయూ1001 రకం	1540	1540
వ్యాపారస్థులు(పాతవి)	1249	1159
కందులు	4159	3782
పెసర్లు	4511	4511
అలుచందలు(నల్లవి)	5004	4875
అలుచందలు(ఎర్రవి)	4311	4311
ఆలుచందలు(తెల్లవి)	4331	4251
చిక్కుడు	1013	1013
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5000	4700

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం

- కేరళ మాజీ మంత్రి భినయ్ విశ్వం
- ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు ప్రారంభం



అభివాదం చేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ జాతీయ నేతలు

కేయూ క్యాంపస్: మతోన్మాద శక్తులపై, విద్యా రంగ సమస్యలపై పోరాడాలని కేరళ మాజీ మంత్రి, ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి భినయ్ విశ్వం పిలుపునిచ్చారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్‌ఎఫ్) జాతీయ సమితి సమావేశాలు కాకతీయ యూనివర్సిటీలోని ఫిజిక్స్ విభాగంలోని సెమినార్‌హాల్‌లో శనివారం ప్రారంభమయ్యాయి. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీ ఉల్లా ఖాద్రీ అధ్యక్షత వహించిన ఈ సభలో బినయ్ విశ్వం ముఖ్య అతిథిగా మాట్లాడారు. దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీల్లో మతోన్మాద శక్తుల దాడులు పెరిగిపోయాయని తెలిపారు. విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన యూనివర్సిటీల్లో కుల,మత రాజకీయాలు తగదన్నారు. దేశంలో అక్కడక్కడ బాబాలు, దొంగ స్వాములు ఆశ్రమ విద్యాలయాల పేరుతో వేధింపులకు గురిచేస్తున్నా మోదీ ప్రభుత్వం వారికి వత్తాసు పలుకుతోందని విమర్శించారు. దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించకుండా ఎఫ్‌డీఐ పేరుతో విదేశీ యూనివర్సిటీలను తీసుకొచ్చే యత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలోని ఐసీహెచ్‌ఆర్ చైర్మన్‌గా కాకతీయ యూనివర్సిటీకి చెందిన ఆర్‌ఎస్‌ఎస్ భావాలు కలిగిన హిస్టరీ రిటైర్డ్ ప్రొఫెసర్ సుదర్శన్‌రావును నియమించుకున్నారని ఆరోపించారు. 1992 డిసెంబర్ 6న హిందుత్వ మతోన్మాదులు బాబ్రీ మసీద్‌ను కూల్చివేశారన్నారు. శాస్త్రీయ విద్యావిధానం అవసరం న్యూ ఇండియా న్యూ ఎడ్యుకేషన్ తో దేశం ముందుకెళ్లాలంటే పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా, విద్యా వ్యతిరేక విధానాలను ఏఐఎస్‌ఎఫ్ జాతీయ సమితి సమావేశాల్లో చర్చించి పక్కా ప్రణాళికతో మిలిటెంట్ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలనుంచి తప్పుకునేవిధంగా ప్రజా వ్యతిరేక విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వజిత్, ఏఐఎస్‌ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు, ఢిల్లీకి చెందిన ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రహీలపర్వీన్ మాట్లాడారు. జాతీయ సమితి సమావేశాల్లో భవిష్యత్ పోరాటాలు చేసేందుకు ఉపక్రమించేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ఏఐఎస్‌ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వేణు, శివరామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, రంగన్న, పంజాబ్ రాష్ట్రకార్యదర్శి విక్కి మహేశ్వర్, రాజస్తాన్ రాష్ట్ర కార్యదర్శి నితిన్, రాష్ట్ర బాధ్యులు రంజిత్, అశోక్‌స్టాలిన్, రాజారాం, భానుప్రసాద్‌తో పాటు జిల్లా అధ్యక్షుడు కె నరేశ్, గడ్డం నాగార్జున తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రారంభ సూచికగా శ్వేత అరుణ పతాకాన్ని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. ఈ నెల 7న సాయంత్రం ఈ సమావేశాలు ముగియబోతున్నాయి

పదోన్నతులు పొందిన ఉద్యోగులకు పోస్టింగులు

- వరంగల్ మార్కెట్ నుంచి ఇద్దరు, కేసముద్రం మార్కెట్ నుంచి ఒకరు బదిలీ

వరంగల్ సిటీ: గత 15 రోజుల కిందట రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ శాఖలో పనిచేస్తున్న 15 మంది అసిస్టెంట్ సెక్రెటరీలకు గ్రేడ్–3 ఉద్యోగులుగా పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. ఇందులో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ముగ్గురు ఉద్యోగులకు గ్రేడ్–3 కార్యదర్శులుగా పదోన్నతులు దక్కాయి .కాగా వరంగల్ మార్కెట్‌లో ఏఎస్‌లుగా పనిచేస్తున్న ఓని కుమారస్వామి గ్రేడ్–3 కార్యదర్శిగా ములుగుకు బదిలీ కాగా, మరో ఏఎస్ ఎండీ.బియాబాని గ్రేడ్–3 కార్యదర్శిగా కొండకండ్ల మార్కెట్‌కు బదిలీ అయ్యారు. కాగా కేసముద్ర ం మార్కెట్‌లో పనిచేస్తున్న మరో ఏఎస్ సాలయ్య ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మార్కెట్‌కు గ్రేడ్–3 కార్యదర్శిగా బదిలీ అయ్యారు. వీరి స్థానంలో నూతన ఏఎస్‌లు చార్జిలు తీసుకోవాల్సి ఉంది. 15 రోజుల క్రితం సాక్షి దినపత్రికలో పదోన్నతుల వివరాలు పూర్తిగా ప్రచురి తమైన విషయం కూడా విధితమే.

కేటీపీపీలో విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

గణపురం(భూపాలపల్లి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో శనివారం విద్యుదుత్పత్తి పునఃప్రారంభమైంది. వార్షిక మరమ్మతులో భాగంగా కేటీపీపీ మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్‌లో గత నెల 16న విద్యుదుత్పత్తి నిలిపివేశారు. సుమారు 20 రోజులపాటు మరమ్మత్తు పనులు కొనసాగించిన అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు ఈ ప్లాంట్‌లో విద్యుదుత్పత్తిని ప్రారంభించారు. కేటీపీపీ రెండో దశ 600 మెగా వాట్ల ప్లాంటులో బాయిలర్ ట్యూబ్ లీకేజీతో విద్యుదుత్పత్తి నిలిపివేశారు. ఐదు రోజులపాటు మరమ్మతు చేసిన అనంతరం పూర్తిస్థాయిలో శనివారం ఉదయం నుంచి విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. కేటీపీపీ రెండు దశల్లో విద్యుదుత్పత్తి ప్రారంభమైందని సీఈ మంగేష్ కుమార్ తెలిపారు.

భవిష్యం



మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బందువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

వరంగల్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

29.3°/12.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30	సరదాగా కాసేపు
ఉ.09.30	జ్యూక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.12.30	ప్రాపర్టీ ప్లస్
మ.02.30	న్యూస్ ఫీచర్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
సా.06.00	రీజనల్ న్యూస్
సా.06.30	న్యూస్ ఫీచర్
రా.07.30	స్టార్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
- ఉ.07.00 బోస్
- ఉ.09.30 జగపతి
- మ.12.00 అపరిచితుడు
- మ.03.00 కత్తి కాంతారావు
- రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
- ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
- ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
- ఉ.11.00 ద జంగిల్ బుక్
- సా.04.15 రష్ అవర్ 2
- సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
- ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
- ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
- ఉ.09.30 స్టోర్క్స్
- మ.12.42 300
- సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
- ఉ.06.11 పిక్సెల్స్
- ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
- ఉ.10.23 కార్స్
- మ.12.43 టర్బో
- సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
- ఉ.07.00 నిర్ణయం
- ఉ.09.00 లీడర్
- మ.12.00 సీమటపాకాయ్
- సా.06.00 పసివాడి ప్రాణం
- రా.09.00 అశోక్



జీ సినిమా
- ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
- ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
- మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
- సా.05.27 కమాండో 2
- రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

పగటి పూట వెలుగులు..



భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగటి పూట దీపాలను అపివేయాల్సిన కార్యాలయ సిబ్బంది, అధికారులు పట్టించుకోవడం లేదు.

–పంపినవారు:నడిగొట్టు సమ్మయ్య, గ్రామస్తుడు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9533728871

లోకల్ వాయిస్

ఇసుకలారీలను అదుపుచేయాలి



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మీదుగా కాళేశ్వరం నుంచి హైద్రాబాద్ వెళ్లే ఇసుక లారీలను అదుపుచేయాలి, వాటి వేగాన్ని అరికట్టాలి. వాటితో రోడ్డుపై ప్రతిదినం ప్రమాదాలు జరుగుతున్నాయి. లారీలను ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలువరించి రాత్రి పూట మాత్రమే అనుమతించాలి.

– పుల్యాల తిరుపతి, భూపాలపల్లి

'పల్లె ప్రగతి నిద్ర'ను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్ నాయుడు

గణపురం: మండలంలోని చెల్పూరు గ్రామంలో ఈ నెల 8వ తేది రాత్రి శాసనసభాపతి సిరికొండ మధుసుదనచారి పల్లె ప్రగతి నిద్ర చేయనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివి ప్రసాద్ నాయుడు తెలిపారు. శనివారం చెల్పూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 8వ తేది సాయంత్రం 6 గంటలకు స్పీకర్ చెల్పూరు గ్రామానికి చేరుకొని గ్రామంలో కాలినడకన పర్యటిస్తారని తెలిపారు. రాత్రి బుడిగజంగాలకాలనిలో భోజనం చేసి అక్కడే నిద్రిస్తారని ఆయన వివరించారు. టీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో చెల్పూరు సర్పంచ్ కొత్త పద్మ, నాయకులు బైరగాని కుమారస్వామి, రత్నం రవి, కోల రవిందర్, అయిత రమేష్, చెన్నూరి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం.. కోటి తిప్పలు

- 8 నెలలుగా నీళ్లురాక సుభాష్‌కాలనీ వాసుల ఇబ్బందులు
- నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
- పట్టించుకోని కౌన్సిలర్లు



గోదావరి నీటిట్యాంకు

భూపాలపల్లి రూరల్:

తాగునీళ్లందించాలని గత 8 నెలలుగా నీళ్లకోసం తిప్పలు పడుతున్నారు సుబాష్ కాలనీ వాసులు. బట్టలు ఉతకాలంటే బోరింగుల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని కాలనీ మహిళలు వాపోతున్నారు. నీటి గోస తట్టుకోలేక కొన్ని కుటుంబాలు ఇళ్లు ఖాళీచేసి వెళ్లాల్సిన పరిస్థితితులు దాపురించాయంటున్నారు. అధికారులకు, పాలకులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్న స్పందించడం లేదని తెలుపుతున్నారు. నగర పాలకులు భగరథనీరు వస్తుందని, సింగరేణి అధికారులు అమాసకోసారి, పుణ్ణానికోసారి వచ్చి చూడటం, వెళ్లడంతప్ప నీటిని సరఫరా చేయించింది లేదంటున్నారు. ఈ కాలనీ ప్రక్కనే గోదావరి నీటి ట్యాంకు ఉన్నప్పుడు నీరెందుకు అందించడం లేదని సింగరేణి, నగర పంచాయతీ అధికారులను కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు.

ట్యాంకు పక్కనే ఉన్నా..

సముద్రం తలాపున ఉంచుకొని చేప నీళ్లకెడ్చినట్లు ఉంది కాలనీ వాసుల పరిస్థితి. ఈ కాలని మధ్యలోనే గోదావరి వాటర్ కోసం నిర్మించిన 5లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు ఉంది, దీనినుంచి అర కిలోమీటర్ దూరంలో ఉన్న మిలీనియం క్వార్టర్స్‌కు నీటిని సరఫరా చేస్తున్నారు. కానీ 100 అడుగుల దూరంలో ఉన్నప్పటికీ తమ కాలనీకి నీటిని సరఫరా చేయక పోవడంలో ఆంతర్యమేమిటో తెలువడం లేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. నగరపాలకులు, సింగరేణి అధికారులు జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అధికారుల, నగరపాలకుల నిర్లక్ష్యం కారణంగా నీరు సరఫరా కావడం లేదని, సింగరేణి నగర పంచాయతీ కౌన్సిలర్లకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకునేవారే కరువయ్యారని వాపోతున్నారు. జీఎం స్థాయి అధికారికి విన్నవించినా, ఎన్ని సార్లు ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని మహిళలు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా కాలనీవాసులు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కౌన్సిలర్ నగర పంచాయతీ నుంచి మూడు రోజులకు ఒకసారి ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయిస్తున్నారు. ఆ నీరు సరిపోక కాలని వాసులు గోదావరి నీటి ట్యాంకు నుంచి క్యాన్ల ద్వారా తెచ్చుంటున్నారు.

తాగునీరు సరఫరా చేయాలి



ఇక్కడ పరిస్థితి ఏం బాగాలేదు. నీరు రాక ఇబ్బందులు అన్ని ఇన్నీ కావు, ఇంతకు ముందు నీళ్లు మంచిగానే వచ్చేవి. గత సంవత్సర కాలం నుంచి నీళ్లు సరిగా రావడంలేదు. ఇటీవలే నూతనంగా పైపులు వేశారు. అధికారులు నీటి ఎద్దడిని లేకుండా చర్యలు తీసుకోవాలి.

బాలరాజు గౌడ్ ,కాలనీ వాసి

రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి



మాట్లాడుతున్న శాసనసభాపతి సిరికొండ

రేగొండ: బీటీ రోడ్ల నిర్మాణం కోసం రేగొండ మండలానికి రూ. 5.5 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో స్పీకర్ విలేకరుల సమావేశంలోమాట్లాడారు. మండలంలోని జగ్గయ్యపేట శివారు గ్రామమైన రామగుండాలపల్లె గ్రామస్తుల చిరకాల వాంఛ అయిన.. జగ్గయ్యపేట–రామగుండాల పల్లే, చెన్నాపురం మీదుగా పరకాలకు వెళ్లేందుకుగాను బీటీ రోడ్డు నిర్మాణం కోసం అధికారులతో మాట్లాడి రూ.3.50 కోట్ల నిధులకు ప్రతి పాదనలు పంపడం జరగిందన్నారు. అట్టి రోడ్డుకు రూ.3.50 కోట్ల నిధులు మంజూరు కాగా పోచంపల్లి–దుంపిళ్ల పల్లె గ్రామం వరకు రూ.2.10 కోట్లు మంజూరైయినట్లు తెలిపారు. రంగయ్యపల్లే నుంచి దమ్మన్నపేట వరకు, అదే విధంగా భూపాలపల్లి ప్రధాన రహదారి నుంచి నారాయణపురం గ్రామం మీదుగా తిరిగి మళ్లీ భూపాలపల్లి రోడ్డు వరకు బీటి రోడ్ల మంజూరీ కోసం ప్రతిపాదనలు కూడా పంపించామన్నారు.

హర్షం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు..

రోడ్డు సమస్య గురించి గత పాలకులకు విన్నవించినా వారు పట్టించుకోలేదని రామగుండాలపల్లే గ్రామస్తుడు, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మటిక సంతోష్ తెలిపారు. స్పీకర్ చొరవతో రూ.3.50 కోట్లను మంజూరు కావడంపై రామగుండాలపల్లే , జగ్గయ్యపేట గ్రామస్తుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్‌గౌడ్, పున్నం రవి, మైస భిక్షపతి, అయిలి శ్రీధర్‌గౌడ్, బలేరావు మనోహర్‌రావు, లెంకల రాఘవరెడ్డి, రాజిరెడ్డి, ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చిట్యాల: మండల కేంద్రంలో ఇటీవల కళాకారుల సంఘం జిల్లా నాయకుడు వీణవంక మహేంద్రాచారి మృతి చెందగా అతడి కుటుంబాన్ని శనివారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండ్ర సత్యనారాయణరావు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్ర జ్యోతి, స్థానిక హైస్కూల్ హెచ్ఎం రమేష్ , ఉపాధ్యాయులు పరామర్శించి కుటుంబ భ్యులకు రూ.2వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పులి తిరుపతిరెడ్డి, కామిడి రత్నాకర్‌రెడ్డి, రాయకోంరు, సతీష్, శ్రీనివాస్, తిరుపతి, శివకుమార్, రామకృష్ణ, గొర్రె సాగర్, సుదర్శన్ ,పాండ్రాల స్వామి, చేరి రవీందర్, భద్రయ్య, సాంబశివరావు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

10న వేలం పాటలు

మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి– ముల్కలపల్లి సమ్మక్క–సారలమ్మ జాతరలో ఏర్పాటు చేసే దుకాణాల సముదాయాలకు ఈ నెల 10న వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చెర్మన్ చదువు అన్నారెడ్డి తెలిపారు. జాతరలో దుకాణాలను ఏర్పాటు చేసుకునే వారు ఈ వేలంలో పాల్గొనాలని కోరారు.

ముగ్గురు అనుమానితుల బైండోవర్

రేగొండ: మండలంలోని గోరికొత్తపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని శనివారం తహసీల్దార్ శ్రీరాం మల్లయ్య ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై నాగపురి సధాకర్ తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని ఎక్లాస్‌పూరం గ్రామానికి చెందిన మేకల లింగయ్య, మంథని మండలం పిడిసిల్ల గ్రామానికి చెందిన జడల గంగారం, కాంపెల్లికి చెందిన పళ్లకొండ సారయ్య అనుమానస్పదంగా సంచరిస్తుండగా, గ్రామస్తులు సమాచారం అందించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయడం జరగిందన్నారు.

'మంద కృష్ణను విడుదల చేయాలి'

టేకుమట్ల: ఎస్సీ వర్గీకరణ కోసం రెండు దశాబ్ధాలకు పైగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మంద కృష్ణమాదిగను బేషరతుగా విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాం రాంచందర్‌మాదిగ డిమాండ్ చేసారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంద క్రిష్ణమాదిగను విడుదల చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. రేణుకుంట్ల సంపత్, అంబాల రమేష్, కొల్గూరి సదానందం, మచ్చ ప్రభాకర్, ఎరివెల్లి రాజేశ్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

Education

ONE SITTING

■ **One Sitting / Year wise.** 10th/ Inter/ Degree/ P.G/ MBA/ MCA/ Diploma & B.Tech. Admission Last Date: 15-01-2018. Cont. Authorised Center. Students College, Wgl- 7731857190, HNK- 9246898595. [W-688273]

DISTANCE EDUCATION

■ **Direct 10th, Inter, Degree (All),** PG(All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, Ph.D, St. Aloysius March Exams. 9160081597, 7093266087. [HA-50868]

■ **Acharya Nagarjuna University** Center for Distance Education. B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MSW, MCA, MBA, JMC, IT, BLISc, MLISc. 9030577221, 9392919190. [M-20]

DIRECT FINAL YEAR

■ **Exams in Next Month. 10th,** ఇంటర్, డిగ్రీ, పి.జి, డిప్లమా, B.Tech, M.Tech, MBA, MCA, M.Phil, Ph.D పూర్తి. Cont: DSR Distancts College, 9346634381. [W-688320]

స్పెషల్ కంప్యూటర్ శిక్షణలు

■ **PGDCA, MDTP,** హార్డ్‌వేర్, ఇంటర్నెట్, మొ॥ 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-680995]

Real Estate

స్థలం అమ్మబడును

■ భూపాలపల్లి (జయశంకర్) జిల్లాలో శుభమస్తు షాపింగ్‌మాల్ వెనుకాల 4 గుంటల స్థలం అమ్మబడును. సంప్రదించండి: సెల్: 9912949990, 8247894498. [W-688279]

కుడా లేఅవుట్ ప్లాట్లకై

■ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన, కుడా ఆమోదించిన లేఅవుట్ ప్లాట్లకై సంప్రదించండి. సెల్: 9032111600. [W-688314]

PLOT FOR SALE

■ గ్రేటర్ WGL మున్సిపల్ పరిధిలో కుడా అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు కలవు. మడికొండ రింగ్‌రోడ్ ఆనుకొని అన్ని అభివృద్ధిలతో రెసిడెన్షియల్ ప్లాట్లు & బ్యాంక్ లోన్ సౌకర్యం. Shekar Reddy. 8106968963 [W-688311]

■ గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటి పరిధి KUDA అప్రూవ్డ్ లేఅవుట్ మడికొండ NH-168 రింగ్‌రోడ్‌ను ఆనుకొని DPS, HPS, IT పార్క్‌కు అతి సమీపంలో అన్ని హంగులతో అభివృద్ధి చెందిన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. బ్యాంక్‌లోన్. M.R.Lingam- 9346387248. [W-688317]

FLAT FOR SALE

■ **Excise Colony, Adj.** Bhavani Nagar, 2&3 B/R Deluxe Flats for Sale. Peacefull Locality, Vitrified Tiles, Smooth Finished walls, Teak wood Doors, UPVC Windows, Intercom facility, No common walls. GWMC approved Projects. 100% Vaastu work in progress. Loans can be arranged. Ph: 9848045527. [WA-714]

TO-LET

■ **HNK,** శ్రీనివాసనగర్, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 1st floor 2 BHK: రూ॥ 7500/-, 2nd floor 2 BHK: 6500/-, 24గంటలు నీటి వసతి, అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. 9395561655, 9490157175. [W-688323]

■ **HNK,** నక్కలగుట్ట, మయూరి కాంప్లెక్స్ (ఆగారెడ్డి కాంప్లెక్స్)లో 1st ఫ్లోర్‌లో 2 నార్త్ ఫేసింగ్ షట్టర్స్ ఆఫీసులకు, కమర్షియల్స్‌కు కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర: ఆగారెడ్డి- 9490380382. [W-688272]

WANTED BUILDING For LEASE
A Building consists of 10 to 15 Rooms (6000 Sq.Fts to 12000 Sq.Fts area) for running a Primary School (Nursery to V)
Area: Hanamkonda.
9949553180

JSR గ్రూప్ సన్ సొసైటి

■ ప్రతి 200 గజాలకు 8 శ్రీగంధం చెట్లు లేఅవుట్ ప్లాట్లు అమ్మకానికి కలవు. రియల్ ఎస్టేట్ చేయుటకు సేల్స్ మేనేజర్స్, టీంలీడర్స్ కావలెను. 9502040100, 8187010635. [W-680999]

కమర్షియల్ ప్లాటు అమ్మకం

■ **HNK, గోపాల్‌పురం, 100 Ft** క్రాస్‌రోడ్‌లో 1000 చ॥గ॥ కమర్షియల్ ప్లాటు షాపింగ్స్, నర్సింగ్ హోమ్స్‌కు అనుకూలమైన ప్లాటు అమ్మబడును. (నో బ్రోకర్స్) సెల్: 7989432703. [W-680935]

HOUSE FOR SALE

■ **HNK,** కొత్తూర్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర 375 చ॥గ॥ల G+2 (2058x3 Sq.fts) N/F 40' & 15Ft Roads పక్కా వాస్తు గల బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 9885053560 [W-688309]

■ హన్మకొండ, వడ్డేపల్లి Govt పింగిళి జూనియర్ బాలికల కాలేజీ ప్రక్కన, 100' రోడ్‌కు దగ్గరలో, 110 చ॥గల్లో 3 రూమ్స్ N/E గల బిల్డింగ్ 100% వాస్తు అన్ని సౌకర్యాలతో గలది అమ్మకం. 9848602553. [W-688321]

పండ్లతోట అమ్మకం

■ 134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

Services

CHANGE OF NAME

■ **I, GADE RAJANNA (Old Name),** My Name changed GADE RAJENDER (New Name) # 23-6-196/B, Near: Orugallu Petrol Pump, New Shayampet, Hunter Road, Hanamkonda, Warangal Dist- 506001, Telangana State, India. [W-688316]

మహా వారి READY MIX

■ **Ready to Cook Roties** & Poori 3 ని॥ల్లో Ready చేసుకోవచ్చు. ఇడ్లీ, దోశ, వడ, పెసరట్టు, బోండా పిండి లభించును. Call for Door Delivery. Cell: 9951012222. [W-680996]

MOSQUITO SCREENS

■ దోమల నివారణకై అల్యూమినియం Musquito డోర్ & విండోస్‌కు సరసమైన ధరలలో బిగించబడును & న్యూ అల్యూమినియం బాత్‌రూం డోర్స్ అమ్మబడును. Sri Raghavendra Marketing, ప్రొ॥ బి.కిషన్-9849467379. [W-688318]

SAVE WATER & POWER

■ ఇంటిపై వాటర్‌ట్యాంక్ నిండగానే ఆటోమేటిక్‌గా మోటర్ బంద్ అగు కంట్రోలర్స్ వారంటీతో లభించును. సెల్: 8464856262, HNK. [WA-782]

సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్

■ సెప్టిక్‌ట్యాంక్ క్లీనర్: నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont: 9849145043, 9866584455. [W-688270]

CIBIL SERVICES

■ **CIBIL**కి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-680991]

బ్యూటీషియన్, టైలరింగ్ ఉచిత శిక్షణ

■ బ్యూటీషియన్, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వబడును. వయస్సు: 45సం॥లోపు. మహిళలకు మాత్రమే. 60 రోజుల శిక్షణ. సంప్ర: 8297263586, 7981498911. [W-688312]

HARSHA CATERING

■ **Harsha Outdoor Caters if you ♥** good, Food, you'll ♥ us. Cont: Balasamudram Main Road, Hanamkonda. Contact: Cell: 9392667700, 9848072151. [W-680998]

SIRI ASSOCIATE

■ పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్, హోమ్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్ ఇప్పించబడును. PAN కార్డ్ & IT రిటర్న్ చేయించబడును & కుడా లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును & కొనబడును. 9666142226, 8886730301. [W-688278]

TOURS & TRAVELS

■ 27/1 గంగాసాగర్ + కామఖ్య, 18/2 & 6/2 కాశీ, 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. 93983 36779. [V-599930]

సాయి సేవా ట్రస్ట్

■ వడ్డేపల్లిలోని సాయి సేవా ట్రస్టు నందు వృద్ధాప్యములో మంచముకే పరిమితమైన వారికి నూతనంగా అన్ని వసతులతో అనుభవజ్ఞులైన ఆయా, నర్సుల పర్యవేక్షణ. 9705163663, 9959178832. [W-680947]

BUSINESS SERVICES



భద్రకాళి హౌజింగ్ లోన్స్

■ పర్సనల్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటన్స్, పాన్ కార్డు చేయబడును. సంప్రదించండి: సెల్: 9063016858, 7386620533. [W-688313]

BUSINESS OFFER

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

HEALTH CARE



SKIN & SEX SPECIALIST

■ అన్నిరకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర: డా॥ఎల్.కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA). S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీకాలనీ, హన్మకొండ. 9394337099. [W-680975]

హోమియో ఫిజీషియన్

■ తాత్కాలిక, దీర్ఘకాలిక వ్యాధులకు సమర్థవంతమైన హోమియో చికిత్సకై సంప్ర: డా॥ పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, ఏసియన్ శ్రీదేవి మాల్ దగ్గర, బాలసముద్రం, స్విమ్మింగ్ పూల్ ప్రక్కన, HNK. 9440229646. [W-688315]

పైల్స్ & ఫిస్టులా

■ పైల్స్, ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ For Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications. సంప్ర: డా॥ జి.హేమలత-9491819416, డా॥జి.సంపత్-9440428208. [W-680997]

SEX SPECIALIST

■ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు, అంగస్తంభన, శీఘ్రస్కలనం, అన్నిరకాల సెక్స్ వ్యాధులకు చికిత్స చేయబడును. అనుపమ క్లినిక్, డా॥ SK.సర్కార్,D.N.Y.S కొత్తబస్టాండ్ రోడ్, HNK. 9346366031. [WA-3288]

శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్

■ ఎంతటి అసాధ్య వ్యాధులకైనను హోమియో చికిత్సకై సంప్ర॥ 28సం॥ల Exp. Dr. Ch. జితేందర్, BHMS, శ్రీ రాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూబస్టాండ్, HNK. 9849117394. [W-680934]

Wanted

■ **Hema Hyundai authorised** Dealers for Hyundai Motors Needs Sales Executives: Any Graduate (2 Wheeler is must) with good communication Skills. Receptionist: Good looking Female graduates with good communication skills. Walk in with resume on 08-01-18 between 11am to 1pm to Hema Motors (P) Ltd, Opp: Govt ITI, Mulugu Road, Warangal. 8008204442. [WA-419]

■ **Wanted Female Experienced** TeleCallers. Contact: Sri Consulting, Cell: 9397092929, 9398147914. [WA-3289]

■ 2 లేదా 3 సం॥ల అనుభవం, LMVD లైసెన్స్ కల్గిన కారు (Car) డ్రైవర్స్ కావలెను. 08-01-18 నాడు నేరుగా సంప్రదించగలరు. ఉ॥ 11గం॥ల నుండి 1గం॥ వరకు. హేమా మోటార్స్, Opp: Govt ITI, ములుగురోడ్, వరంగల్. Cell: 8008204442. [WA-419]

■ **ISO 1400I: 2015** సర్టిఫైడ్ గల రియల్ ఎస్టేట్ సంస్థలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వివరాలకు సంప్ర: 9492072491. [W-688269]

■ హన్మకొండ చౌరస్తాలోని గిఫ్ట్స్ & లేడిస్ ఎంపోరియంలో పనిచేయుటకు అనుభవం గల బాయ్స్ & గర్ల్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Cont: 9849028581 [WA-11547]

■ **Wanted 2 Male Executives** for Marketing (Loan Dept) & Wanted 1 Female Executive for Cashier Position. Cont: 7013300636. [W-680965]

■ **Wanted Jobs** to Work on role basis. Q: Any Graduation (B.Com, B.Sc, B.Pharm, B.Tech also) Sal: 8500/- above. Cont: 9700085250. [W-688275]

■ సొంత 4 వీలర్ వెహికిల్ కల్గియుండి ప్రముఖ రియల్ ఎస్టేట్‌లో మేనేజర్స్‌గా చేయుటకు అర్హత గల అభ్యర్థులు కావలెను. సంప్రదించండి: సెల్: 8519962113, 9121081986. [W-688276]

■ రత్నశ్రీ ఫర్నీచర్స్‌లో కేవలం కూర్చోని షాప్ చూసుకోవడానికి Good looking, Married / Un Married అమ్మాయి కావలెను. టైం:10am -7.30pm. Cell: 8106683662, 9059764983. [W-688277]

■ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో గవర్నమెంట్ ప్రాజెక్ట్ వర్క్ చేయుటకై యువతీ యువకులు కావలెను. సెల్: 7660998282, 7799669266. [W-680994]

■ కొత్తకొండ సిల్వర్ ప్యాలెస్ & జ్యూలర్స్ షాప్‌లో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (యువతీ యువకులు) వరంగల్ సిటీ వారు మాత్రమే సంప్రదించగలరు. Opp: BIG'C' షోరూం, చౌరస్తా, WGL. 7337275555. [W-688274]

■ స్పాట్ జాయినింగ్ మీ జిల్లాలలోని ప్రముఖ Ltd.కంపెనీలలో పనిచేయుటకు సూ॥వైజర్స్,టీం లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500/- - 18,000/- OT రూం+ మీల్స్ ఫ్రీ. Q: 5th - డిగ్రీ. A to Z Solution 3-5/1 Shobha Colony, Bala nagar. ఫోన్: 9948896753, 9948853891. [H-694788]

■ పని వారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర: 9032688849/ 040-48555762/763 [H-694544]

■ నో ఇన్వెస్ట్‌మెంట్, నో డోర్ టు డోర్ సేల్స్ పార్ట్/ఫుల్ టైం చేస్తూ హై ఇన్‌కమ్ ఎర్న్ చేసుకొనే అవకాశం. Qly: 10th to Any Degree, Age: 20+ ✆ 7842319593. [B-699566]

■ **Wanted Sales Representatives** for Reputed Surgical Organization in TELANGANA (Attractive Package) Mail your to hst2988@gmail.com. [L-604000]

■ శుభగృహ ప్రాజెక్ట్ హైదరాబాద్ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & మేనేజర్స్ కావలెను. ఫిక్స్‌డ్ శాలరి, 10,000/- to 22,000/- ఎటువంటి టార్గెట్, అనుభవం అవసరం లేదు. ఫోన్: 9396683979. [V-680439]

■ **Hydలో** ప్ర. కంపెనీలో డైరెక్ట్ జాబ్. వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, సె॥గార్డ్స్ కా॥. జీ: 12000 -18000, భో జనం+రూం ఫ్రీ. సంప్ర: IDPL Bus Stop, బాలానగర్, Hyd., 8367587224 [H-694786]

■ పెద్దవారికి సేవ చేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ హైదరాబాద్‌లో సీనియర్ సిటిజన్ జంటను చూసుకోవటానికి 45 నుండి 55 వయస్సు గల తెలుగు చదవగల తెలంగాణకు చెందిన ఆడమనిషి కావలెను. వసతి కలదు. సంప్ర: 7337595910. [H-694887]

■ నర్సంపేట, తొర్రూరు, భూపాల్‌పల్లి, జనగాం మండలాల్లో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ. 8500427978, 7680954625. [T-0890796]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవ చేయుటకు (స్త్రీ/పు) 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 9515119570, 98493 26690. [B-0886509]

WANTED TEACHERS

■ **Wanted Lady Teacher** for UKG @ Subedari. English Fluency is must. Contact @ 7997196104. [W-688322]

■ **Wanted to Teach** English, E.V.S for UKG, I & II and Maths I-V Classes. Vignan Model School (E/M), Dharmaram. Cont: 8341599333. [W-688319]

WEEKEND సాక్షి 7
ఆదివారం 7-1-2018


- మానసిక వికలాంగులకు చేయూతనందిస్తున్న ఎన్‌ఆర్‌ఐలు
- విదేశాల్లో స్థిరపడినా పుట్టిన ప్రాంతంపై మమకారం
- బన్ను న్యూరో రిహాబిలిటేషన్ సెంటర్‌ను స్థాపించిన చరంజిత్‌రెడ్డి
- మల్లికాంబ మనోవికాస కేంద్రానికి సాయం అందిస్తున్న జ్యోతిరెడ్డి, తోట రవీందర్
- ఆదర్శంగా నిలుస్తున్న ప్రవాసభారతీయులు

వారు జన్యులోపంతో జన్మించిన పిల్లలు.. అందరిలా ఆడిపాడాల్సిన వయసులో మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు.. తల్లిదండ్రుల పేదరికం కారణంగా మెరుగైన వైద్యం పొందలేకపోతున్నారు. పాఠశాలలకు వెళ్లి చదువుకో లేకపోతున్నారు.. అయితే ఇలాంటి వారిని ఆదుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ప్రవాస భారతీయులు ముందుకొచ్చారు. ఒకరు మానసిక చికిత్స కేంద్రాన్ని నెలకొల్పగా.. మరికొందరు వారికి ఉచిత భోజనం, వసతి అందిస్తున్న కేంద్రానికి తమవంతు సాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఈనెల 9న ఎన్‌ఆర్‌ఐ డేను పురస్కరించుకుని మానసిక వికలాంగులకు మమతను పంచుతున్న మానవతావాదులపై ప్రత్యేక కథనం.



మానసిక వికలాంగులతో కరచాలనం చేస్తున్న ఎన్‌ఆర్‌ఐ తోట రవీందర్ (ఫైల్)

సహృదయులు



మానసిక వికలాంగులతో మాట్లాడుతున్న చరంజిత్‌రెడ్డి (ఫైల్)

చరంజిత్‌రెడ్డి చిరుహాసం

కాజీపేట అర్బన్: వర్ధన్నపేట మండలం దమ్మన పేటకు చెందిన వీరమల్ల సాయిరెడ్డి, పద్మజ దంపతులకు కుమారుడు చరంజిత్‌రెడ్డికి చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలపై ఆసక్తి ఉండేది. కాజీపేట ఫాతిమానగర్‌లోని సెయింట్ గ్యాబ్రియల్స్‌లో పదో తరగతి, కేఎంసీలో ఎంబీబీఎస్ చదివిన ఆయన ఇంటర్నల్ మెడిసిన్ ఎండీని యూఎస్‌ఏలోని న్యూజెర్సీలో పూర్తిచేశారు. ప్రస్తుతం న్యూజెర్సీలోని న్యూహ్యాబ్‌శైర్‌లోని అండ్రోస్కోగిన్ వ్యాలీ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. చరంజిత్‌రెడ్డి జనరల్ ఫిజిషియన్‌గా 2000లో అమెరికాకు వెళ్లి అక్కడ రెండేళ్ల పాటు మానసిక వికలాంగులకు సేవలందించారు. కాగా, వరంగల్‌లో 10వేల మంది మానసిక వికలాంగులు ఉన్నారని తెలుసుకుని వారికి సేవలందించాలనే సంకల్పించారు. ఈ మేరకు తల్లి పద్మజపై ఉన్న మమకారంతో 2013లో హైదరాబాద్‌లో 'బన్ను ఆరోగ్యదా సేవా సొసైటీ'కి శ్రీకారం చుట్టారు. 2014లో హన్మకొండ ప్రకాష్‌రెడ్డిపేట వద్ద బన్ను న్యూరో హెల్త్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు.

> **మెంటల్లీ హ్యాండీక్యాప్డ్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పుతా**
>
> హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెంటల్లీ హ్యాండీక్యాప్డ్ మాదిరిగా వరంగల్ నగరంలో కూడా ఒకటి ఏర్పాటు చేస్తా. మానసిక వికలాంగులకు సేవ చేయడం ఆనందంగా ఉంది. స్కూల్, కాలేజీ, హాస్టల్ ఆస్పత్రి అన్ని ఒకే చోట ఉండే విధంగా ఏర్పాటు చేస్తా.
>
> **- వీరమల్ల చరంజిత్‌రెడ్డి, బన్ను రిహాబిలిటేషన్ సెంటర్ వ్యవస్థాపకుడు**



మానసిక వికలాంగులకు మనోధైర్యం...

మానసిక వికలాంగులకు చిరంజిత్‌రెడ్డి బన్ను న్యూరో హెల్త్ రిహబిలిటేషన్ సెంటర్ ద్వారా స్పీచ్‌థెరపీ, ఫిజియోథెరపీ, స్పెషల్ ఎడ్యుకేషన్, కలర్ కాన్సెప్ట్, టాయిలెట్ కంట్రోల్, ఒకేషనల్ ట్రైనింగ్ ఉచితంగా అందిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 9.30కు విద్యార్థులను మూడు బస్సుల్లో ప్రకాష్‌రెడ్డిపేటలోని సెంటర్‌కు తీసుకొచ్చి సాయంత్రం 4.15 గంటలకు ఇంటి వద్ద వదిలి పెడుతున్నారు. సెంటర్‌లో ప్రస్తుతం 120 మంది మానసిక వికలాంగులున్నారు.



మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు, సిబ్బందితో దూదిపాల జ్యోతిరెడ్డి(ఫైల్)

మమతను పంచుతున్న మల్లికాంబ

హన్మకొండ అర్బన్: హన్మకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం మానసిక వికలాంగులకు మమతను పంచుతోంది. పలువురు ఎన్‌ఆర్‌ఐల సహకారంతో పదిమందితో ప్రారంభమైన కేంద్రం నేడు 200 మంది పిల్లలకు ఆశ్రయం కల్పించి ఆదుకుంటోంది. బండ రామలీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మల్లికాంబ మనోవికాస కేంద్రం ఆవరణలో సుమారు రూ.7 లక్షలతో జిల్లాకు చెందిన ఎన్‌ఆర్‌ఐ దూదిపాల జ్యోతిరెడ్డి సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు.అలాగే కేంద్రంలోని పిల్లలకు నిత్యాన్నదాన కార్యక్రమంలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

> **ఎన్‌ఆర్‌ఐల సహకారం మరువలేనిది..**
>
> మల్లికాంబ మనోవికాస కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న సేవల్లో ఎన్‌ఆర్ఐల సహకారం మరువలేనిది. పెద్ద మొత్తం అవసరాల విషయంలో వారి సహకారం ఎన్నటికీ మరిచిపోలేం. సాయిబాబా ఆలయ నిర్మాణం, వాషింగ్ యూనిట్ ఏర్పాటు, భవన నిర్మాణం వంటి పెద్ద కార్యక్రమాలు ఎన్‌ఆర్‌ఐల సహకారంతో పూర్తి చేశాం. మేం చేస్తున్న కృషికి వారి సహకారం తోడవతుండడంతో పిల్లలకు మెరుగైన సేవలు అందించగలుగుతున్నాం.
>
> **-బండ రామలీల, మల్లికాంబ మనోవికాస కేంద్రం వ్యవస్థాపకురాలు**



తనతోపాటు కుటుంబ సభ్యుల జన్మదిన వేడుకలు కేంద్రంలోనే జరుపుకుంటూ పిల్లలను సంతోషపరుస్తున్నారు. జయశంకర్ జిల్లా మైలారం గ్రామానికి చెందిన జ్యోతిరెడ్డి అమెరికాలో కీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు సీఈఓగా వ్యవహరిస్తున్నారు. కాగా, రఘునాథపల్లి మండలం తమ్మడపల్లికి చెందిన తోట రవీందర్ కూడా మల్లికాంబ మనోవికాస కేంద్రానికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నారు. సుమారు రూ.7లక్షలతో వాషింగ్ యూనిట్, రూ. 5 లక్షలు భవన నిర్మాణానికి సాయం అందించారు. వీరిద్దరితోపాటు రామానుజమ్మ అనే ఎన్‌ఆర్‌ఐ కేంద్రానికి సుమారు రూ. 2లక్షల విలువైన 20 కేవీ సామర్థ్యం కలిగిన జనరేటర్ అందజేశారు.

సాక్షి Weekend
ఆదివారం । జనవరి । 7 । 2018


ఆకవరం ట్రస్టుతో అభివృద్ధి



వాటర్‌ప్లాంట్ కోసం భవన నిర్మాణం

దేవరుప్పుల(పాలకుర్తి): సేవాదృక్పథంతో పుట్టిన ఊరిలో అభివృద్ధి పనులు చేస్తున్నారు ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ నర్సింహారెడ్డి. 1974 లో అమెరికాకు వెళ్లి ఐడోహా రాష్ట్రంలో రెమటాలజీ(కీళ్ల నిపుణులు)గా స్థిరపడ్డారు. పెద్ద మడూరులో తన తల్లిదండ్రులు ఆకవరం వెంకటమ్మ, కోదండరామ్ పేర స్మారక ట్రస్టు నెలకొల్పారు. పాఠశాలలో ల్యాబ్ పరికరాలు, రూ. లక్ష కేటాయించి కళావేదిక నిర్మించారు.వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 2 లక్షలు అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు.

విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..



ఏ రంగంలో రాణించాలన్నా విద్యే కీలకం. ఇందుకు నా జీవితాంతం స్వగ్రామంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాను. విద్యార్థులు మాలాంటివారి ప్రోత్రాహాన్ని వినియోగించుకోవాలి **డాక్టర్ నర్సింహారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ**





రెండెకరాల భూమి పత్రాలను మంత్రి శ్రీహరికి అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి దంపతులు (ఫైల్)

ప్రజా సేవే లక్ష్యంగా..

తొర్రూరు(పాలకుర్తి): మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ఓ ఎన్‌ఆర్‌ఐ దంపతులు తన పుట్టిన గడ్డను, చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా రుణాన్ని తీర్చుకుంటున్నారు. గ్రామానికి చెందిన అనుమాండ్ల రాజేందర్‌రెడ్డి ప్రాథమిక, ఉన్నత విద్యను స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదిగి అమెరికాకు వెళ్లి ఎన్‌ఆర్‌ఐగా అక్కడే స్థిరపడ్డారు. రాజేందర్‌రెడ్డి డాక్టర్‌గా పని చేస్తూ, ఝాన్సీరెడ్డి అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఖర్చు చేస్తూ చెర్లపాలెం, గోపాలగిరి, తొర్రూరు గ్రామాల అభివృద్ధితోపాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు.

సేవలు ఇలా..

చర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో 3 తరగతి గదుల నిర్మాణానికి రూ.4.50 లక్షలు, ఉన్నత పాఠశాలలో 2 తరగతి గదులకు రూ. 5 లక్షలు, బోరు మోటార్‌కు రూ. 50వేలు, ల్యాబ్, ఫర్నిచర్‌కు రూ. 50వేలు, డిజీ క్లాస్‌లకు 2 ప్రొజెక్టర్లకు రూ. 80వేలు, స్టేజీ నిర్మాణానికి రూ. 1.50 లక్షలు అందజేశారు. గోపాలగిరిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, తొర్రూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రూ.15 వేల విలువ చేసే టీవీల బహూకరణ, డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి రూ.19 లక్షల విలువ చేసే రెండు ఎకరాల భూమి, పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 5.50 లక్షలు స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామస్తులకు అందించారు.

చదువులమ్మ సేవలో...

- సర్కారు బడికి అండగా నిలిచిన చొల్లేటి
- దశాబ్ద కాలంగా సేవా కార్యక్రమాలు
- ఉత్తమ విద్యార్థులకు నగదు పారితోషికం



రాజనరేందర్‌రెడ్డి దంపతులు

జనగామ: జనగామ జిల్లా కేంద్రానికి చెందిన చొల్లేటి రాజిరెడ్డి, యశోద చిన్న కుమారుడు డాక్టర్ చొల్లేటి రాజనరేందర్‌రెడ్డి గుండె వైద్య నిపుణుడు. వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పదిల పరుచుకున్న ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో స్థిరపడ్డారు. అక్కడ కూడా ఉచిత వైద్య సేవలను అందిస్తూ తనలోని మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఏరియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 12 వరకు విద్యనభ్యసించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తి చేసిన అనంతరం వైద్య రంగంలో మరింత రాణించాలనే దృక్పథంతో అమెరికాకు వెళ్లాడు.

తల్లి పేరుతో ట్రస్టు...

2009లో తల్లి యశోద రెడ్డి మృతి చెందడంతో ఆమె పేరిట ట్రస్ట్‌ను నెలకొల్పి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఆలోచనతో విద్య నేర్చుకున్న బడికి అండగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు జ్ఞాపికలను అందిస్తున్నారు. మొదటి మూడు విభాగాల్లో తెలుగు మీడియం విద్యార్థులకు రూ.15 వేలు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు రూ.10 వేలు అందిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఒక్కో విద్యార్థికి రూ.2 వేల ఖర్చు చేసి 300 మందికి గుండె పరీక్షలను చేయించారు. 2006లో కార్బియో ఫల్మనరీ రీసెర్చ్ (సీపీఆర్) టెస్టులు, 2014లో ఎన్‌ఎంఆర్ గార్డెన్‌లో అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులచే మెగా వైద్య శిబిరం ద్వారా మెరుగైన పరీక్షలు చేయించారు. ప్రణయ్ అనే పేద విద్యార్థికి ఉన్నత చదువులకయ్యే ఖర్చును అరేళ్లుగా అందిస్తూ చదువు విలువను చాటుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యను అందించాలనే ఆశయంతో పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్, ల్యాప్‌టాప్ అందించారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో పేద రోగులకు ఊపిరి పోసేందుకు 'ఆగిన గుండె'ను పని చేసే విధంగా రూ.1.20 లక్షల విలువ చేసే యంత్ర పరికరాన్ని అందించేందుకు ఆలోచన ఉందంటున్నారు.

బడి రుణం తీర్చుకుంటున్నా..

చదువు నేర్పిన బడి రుణం తీర్చుకుంటున్నా. తన జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ప్రభుత్వ పాఠశాల ఎంతగానో ఉపయోగ పడింది. నాడు విద్యా బుద్దులు నేర్పిన గురువులకు ఎన్ని జన్మలైనా రుణం తీర్చు కోలేం. సర్కారు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అండగా ఉండాలనే నిర్ణయంతో తన సహచరినితో పాటు స్నేహితులు స్వాగతించారు. నగదు ప్రోత్సాహంతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి.. చదువులో రాణిస్తారు.

- చొల్లేటి రాజనరేందర్‌రెడ్డి,
ఎన్‌ఆర్‌ఐ, జనగామ



మన... మారా...

పుట్టిన ఊరికి సేవ చ...

- పాఠశాలల అభివృద్ధి, సీసీ రోడ్లు, వ...
- ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమవ...
- విదేశాల్లో స్థిరపడినా.. సొంత ఊళ్ల... పాటుపడుతున్న ప్రవాస భారతీయు...

నేటి సమాజంలో చాలామంది తాను... అని భావిస్తుంటారు. ఏదైనా చేస్తే అది... స్తుంటారు. అయితే తమ అభివృద్ధితో... చేస్తూ పలువురు ప్రవాస భారతీయుల... ఊరి అభివృద్ధికి, సమాజంలో నిరాద... స్తం అందిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజ... న్నారు. 'ఎన్‌ఆర్‌ఐ' డేను పురస్కరించు... పలువురు ప్రవాస భారతీయుల సేవా...


ఎర్రంరెడ్డి ట్రస్టు సేవలు భేష్

మహబూబాబాద్: విదేశాల్లో స్థిరపడినా కన్న ఊరుపై మమకారం పోకుండా సేవాగుణంతో ట్రస్టు స్థాపించి సేవలందిస్తున్నారు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి. మానుకోట మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, సుగుణాదేవి దంపతుల కుమారుడు తిరుపతిరెడ్డి. 2006లో అమెరికాలోని కెంటకి రాష్ట్రానికి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. శాస్త్రవేత్తగా పరిశోధనలు చేశారు. అక్కడే వ్యాపారం కూడా చేశారు. పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేశారు. వరంగల్‌లో పలుచోట్ల విద్యా సంస్థలు నెలకొల్పి పేద విద్యార్థులకు ఫీజులో రాయితీనందిస్తున్నారు. కేసముద్రం మండలంలోని వేంకటేశ్వర దేవాలయానికి రూ. 2 లక్షలు, పర్వతగిరి గ్రామంలో తాగునీటి సౌకర్యానికి రూ. లక్ష, వైద్యశిబిరం నిర్వహణకు రూ.లక్ష కేటాయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రంరెడ్డి సేవా ట్రస్టు ఏర్పాటు చేశారు.



సేవా కార్యక్రమాల్లో ఎన్‌ఆర్‌ఐ తిరుపతిరెడ్డి

ఉర్సు హైస్కూల్‌కు చేయూత..



ఎన్‌ఆర్‌ఐ తోట రవీందర్

కరీమాబాద్: జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి(జీ) గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ తోట రవీందర్ అమెరికాలోని న్యూజెర్సీలో సాఫ్ట్‌వేర్ కంపెనీ నడుపుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి (శివరాత్రి పర్వదినం కోసం)వరంగల్‌కు వస్తారు. విద్య, వైద్యం, దేవాలయాల అభివృద్ధికి రూ. కోట్లు వెచ్చించి తన సేవాగుణాన్ని చాటుతున్నారు. తూర్పు నియోజకవర్గం ఉర్సులోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత ఏయిడెడ్ ఉన్నత పాఠశాలకు రవీందర్ గతంలో 1.50 లక్షల విలువ గల కంప్యూటర్లను అందించారు. అలాగే ప్రతి ఏటా రూ.30 వేల విలువగల నోట్ బుక్స్ కూడా అందిస్తున్నారు. విద్యార్థులందరికీ యూనిఫామ్‌లు ఇస్తూ పేద విద్యార్థుల అభ్యున్నతి పాటు పడుతున్నారు.

తాగునీటి సౌకర్యానికి తోడ్పాటు



ఎన్‌ఆర్‌ఐ నిర్మించిన తాగునీటి పథకం బోరు మో...

గార్ల(డోర్నకల్): గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన మైనంపాటి మురళీధర్‌రెడ్డి మర్రిగూడెంలోని వేట వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో రూ.2 లక్షల వ్యయంతో బోరుబావి, మో టారు, వాటర్‌ట్యాంకు నిర్మించి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. దీంతో దేవాలయంకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య తీరినట్లయింది. మురళీధర్ రెడ్డి గత 30 ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి వ్యాపారం చేసుకుంటూ అక్కడే స్థిరపడ్డాడు. తాను చదువుకున్న గార్ల... ప్రతీ ఏటా 10 వ తరగతిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10... బాలికోన్నత పాఠశాలలో 10 వ తరగతిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన వి... రూ.5,000 నగదు అందజేస్తున్నారు.

సాక్షి Weekend
ఆదివారం | జనవరి | 7 | 2018



సర్కారు స్కూళ్ల బలోపేతమే లక్ష్యం



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

దుగ్గొండి(నర్సంపేట): రైతు కుటుంబంలో జన్మించిన అతను సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశాడు. లండన్‌లో ఎంఎస్ పూర్తి చేసి అక్కడే ఉద్యోగం చేసి 5 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరాడు. పుట్టిన ఊరితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శానబోయిన రాజుకుమార్.

కార్పొరేట్ స్థాయికి ఎదగాలి



ప్రభుత్వ పాఠశాలలు కొంత పురోగతి సాధించినా ఇంకా మెరుగైన విద్య అందడానికి నావంతు కృషి చేస్తున్నాను. వివిధ దేశాలలో ఉన్న నామిత్రుల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాను.. రాజుకుమార్

మన్న
జులు

చేస్తున్న ఎన్ఆర్ఐలు

వాటర్‌ప్లాంట్ల నిర్మాణానికి సాయం
...ంతు సహకారం
...అభివృద్ధికి
...లు

..., తన కుటుంబం బాగుంటే చాలు ... తమకే పరిమితం కావాలని ఆలోచి... పాటు మరో నలుగురికి సాయం ... ముందుకు సాగుతున్నారు. పుట్టిన ... రణకు గురవుతున్న వారికి ఆపన్నహ... లకు మమతానురాగాలను పంచుతు... ుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ... కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.

మాతృభూమిపై మమకారం..

- విదేశాల్లో స్థిరపడినా జన్మనిచ్చిన దేశంలో సేవలు
- ప్రభుత్వ స్కూళ్లకు ప్రొజెక్టర్లు, పుస్తకాల పంపిణీ
- పేదలకు చేనేత యంత్రాలు, కుట్టుమిషన్లు..



లింగాలఘనపూర్‌లో చేనేత మిషన్లను ప్రారంభిస్తున్న దృశ్యం (ఫైల్)

నర్సంపేట: ఉద్యోగ రీత్యా విదేశాల్లో స్థిరపడినప్పటికీ మాతృభూమిపై ఉన్న మమకారం ఆయనను సామాజిక సేవలవైపునకు వెళ్లేలా చేసింది. దేశంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులు, ప్రజలకు చేయూతనివ్వాలనే సంకల్పంతో ఓ స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఉన్నత ఆశయంతో ముందుకు సాగుతున్నారు ఓ ఎన్ఆర్ఐ ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక పరికరాలు, పాఠ్యపుస్తకాలు, బల్లలు, దుస్తులు పంపిణీ చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యఅందించేందుకు కృషి చేస్తున్నారు. జన్మనిచ్చిన మాతృభూమి రుణం తీర్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎరవెల్లి శ్రీధర్. ఆయనకు జిల్లా వాసులు మద్దతుగా నిలిచి సేవలను విస్తృతం చేస్తున్నారు.

యూఎస్ఏలోని ఆల్బనీ రాష్ట్రంలో శ్రీధర్ స్థిరపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆరేళ్లుగా వివిధ రకాలుగా సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులు, మహిళలు అభివృద్ధిలో భాగస్వాములవుతూ తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్నారు శ్రీధర్.

కొంత మందికైనా సేవ చేయాలని..



పేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఆకాంక్ష నాకు మొదటి నుంచి ఉంది. ఒక్కరే అందరికీ సేవలందించడం కష్టం. అందుకే ఏసీటీ సంస్థను ఏర్పాటు చేసి మిత్రుల సహకారంతో ముందుకు సాగుతున్నాం. అన్ని దేశాల కంటే భారత దేశంలోనే బలమైన యువత ఉన్నందున రానున్న రోజుల్లో ప్రపంచలోనే మన దేశం అగ్రగామిగా నిలుస్తుంది.

- ఎరవెల్లి శ్రీధర్ ఎన్ఆర్ఐ

ఆల్బనీ సంస్థ పేరుతో సేవలు

ఆరేళ్ల క్రితం ఆల్బనీ తెలంగాణ కమ్యూనిటీ అనే సంస్థను ఏర్పాటు చేసి ఉమ్మడి జిల్లాలోని తన పరిచయస్తులు, స్నేహితుల ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కమ్యూనిటీలో తనతో పాటు మరో తొమ్మిది మంది సభ్యులను చేర్చుకుని తన సొంత జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. నిరుపేద విద్యార్థులు, ఆర్థికంగా వెనకబడిన మహిళలకు అండగా నిలుస్తున్నారు.

రాష్ట్రంలో 74 ప్రొజెక్టర్ల పంపిణీ..

ఆల్బనీ సంస్థను ఏర్పాటు చేసిన శ్రీధర్ నర్సంపేటకు చెందిన వీరమల్ల మాధవరెడ్డిని రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో 74 ప్రొజెక్టర్ల పంపిణీ చేశారు. అలాగే 84 స్కూళ్లలో దుస్తులు, పుస్తకాలు, టై, బెల్ట్‌లను బహూకరించారు. 24 మంది మహిళలకు కుట్టుమిషన్లు, లింగాలఘన్‌పూర్‌లో ఎనిమిది మందికి చేనేత వస్త్రాలను తయారు చేసే యంత్రాలను సైతం అందజేశారు.



అవుతాపురం పాఠశాలకు ప్రొజెక్టర్ బహూకరిస్తున్న ఎన్ఆర్ఐ దంపతులు గాదె గోపాల్‌రెడ్డి, అరుణాదేవి (ఫైల్)

అవుతాపురం బడికి గోపాల్‌రెడ్డి ఊతం

పెద్దవంగర(పాలకుర్తి): ఆ బడిలో దిద్దిన అక్షర పునాదులతోనే అమెరికాలో పేరుగాంచిన వైద్యుడిగా స్థిరపడ్డాడు గాదె గోపాల్‌రెడ్డి. జనగామ జిల్లాలోని కొడకండ్ల మండలం రేగులకు చెందిన రైతు దంపతులు వెంకటబుచ్చిరెడ్డి, కమలాదేవి కొడుకు గోపాల్‌రెడ్డి. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం ప్రాథమిక పాఠశాలలో అసౌకర్యాల మధ్య విద్యాభ్యాసం చేశారు. కష్టపడి చదివి అమెరికాలో వైద్యుడిగా స్థిరపడ్డారు. ఈ క్రమంలో చదివిన పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్నారు. తండ్రి పేర పాఠశాల కోసం 2 ఎకరాలు అందించారు. రూ.7లక్షల వ్యయంతో ఆరు గదులు నిర్మించి రూ.3లక్షలతో రక్షిత మంచి నీటి ప్లాంటు ఏర్పాటు చేశారు. డయాస్, ప్రొజెక్టర్, క్రీడా పరికరాలు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలకు రూ.3లక్షలు అందించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10వేలు, రూ.5వేల చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. సోలార్ విద్యుత్, సరిపడా బెంచీలు, మరుగుదొడ్లు, విశాలమైన ఆటస్థలం ఉన్నాయి. కార్పొరేట్‌కు దీటుగా పాఠశాల రూపురేఖలే మారిపోయాయి.



...టారు
...హైస్కూల్లో
...0,000, గార్ల
...ద్యార్థినికి

పేద విద్యార్థులకు బాసటగా..



ఇనుగుర్తి పాఠశాలలో బాలికల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లు

కేసముద్రం(మహబూబాబాద్): తాను చదువుకున్న పాఠశాలలోని పేద విద్యార్థులకు పలు సౌకర్యాలు కల్పిస్తున్నారు మండలంలోని ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై గంజి జితేందర్‌రెడ్డి. గ్రామానికి చెందిన గంజి రాంరెడ్డి, కళావతి దంపతుల చిన్న కుమారుడైన గంజి జితేందర్‌రెడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. పది సంవత్సరాల క్రితం అమెరికాలోని ఎన్‌యాకోలీస్ స్టేట్‌లో దంపతులిద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. కొంత మంది ఎన్నారైల ద్వారా జితేందర్‌రెడ్డి డీఎన్ఎఫ్(డిస్ట్రిక్ ఫర్ ఎన్నారై ఫౌండేషన్)ఆధ్వర్యంలో ఇనుగుర్తి జెడ్పీఎస్ఎస్‌లో ఇప్పటికే బాలురకు ఏడు గదుల మరుగుదొడ్లను నిర్మించారు. ప్రస్తుతం బాలికలకు రూ.3లక్షలతో మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. పాఠశాలలో రూ.25వేలతో గ్రంథాలయాన్ని, డిజిటల్ ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ఈడీ టీవీలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వ నిధులతో పాటు కొంత నిధులు సమకూర్చి అందజేశారు.

పెద్దముప్పారం జెడ్పీఎస్ఎస్ కోసం..

దంతాలపల్లి(డోర్నకల్): మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో 50ఏళ్లుగా కొనసాగుతున్న జెడ్పీఎస్ఎస్‌లో చదువుకున్న వారిలో 13 మంది ఎన్ఆర్ఐలు ఉన్నారు. వారంతా తమవంతుగా పాఠశాలలో సౌకర్యాల కల్పనకు సాయం చేస్తున్నారు. ఇంజమూరి రేణుక వివాహానంతరం భర్త శ్రీనివాస్‌తో ఇంగ్లండ్‌లో స్థిరపడింది. రూ.60వేలతో పాఠశాలలో గ్రంథాలయ ఆధునీకరణ, రూ.40వేలతో ప్రొజెక్టర్ బహూకరించారు. రూ.12వేల మంచినీటి పైపులైన్ వేయించారు. అమెరికాలో ఐటీ ఉద్యోగం చేస్తున్న పెండ్లి వెంకటేశ్వర్లు పాఠశాలలో సైన్స్‌ల్యాబ్‌కు రూ.50వేలతో పరికరాలను అందించారు. అమెరికాలో స్థిరపడిన రామగిరి వెంకటేశ్వర్లు రూ.40వేల విలువైన మరో ప్రొజెక్టర్ అందించారు. విద్యార్థులందరికీ రూ.30వేల విలువైన స్టీల్ భోజన ప్లేట్లు, గ్లాసులు బహూకరించారు.



పెద్దముప్పారం జెడ్పీఎస్ఎస్‌లో ఆధునీకరించిన గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎన్ఆర్ఐ రేణుక (ఫైల్)

సాక్షి Weekend
ఆదివారం । జనవరి । 7 । 2018

- కృష్ణాకాలనీ పాఠశాలను దత్తత తీసుకున్న ఎన్ఆర్ఐ ప్రొఫెసర్ రాజశేఖర్
- విద్యార్థులకు డిజీ తరగతుల ఏర్పాటు
- సంగీతం, నృత్యం, కంప్యూటర్ విద్యలోనూ శిక్షణ


ఆదర్శం.. అనుసరణీయం

ఖిలావరంగల్: విదేశీ మోజులో కన్న తల్లిలాంటి సొంత ఊరును వదిలేసి వెళ్తున్న ఈ రోజుల్లో పుట్టి పెరిగిన ఊరికి ఏమైనా చేయాలనే సంకల్పంతో ఓ ఎన్ఆర్ఐ ముందుకు వచ్చాడు. ఎంత ఎదిగినా కన్న వారిని, ఉన్న ఊరిని మరిచిపో కూడదని నిరూపించారు.. అమెరికాలోని న్యూయార్క్ సిటీలో స్థిరపడిన వంగపాటి రాజశేఖర్. ఆయన ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్, రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్నారు. తాను పడిన కష్టాలు మరెవరూ పడకూడదని, తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే తపనతో మొదట విద్యార్థులకు నోట్‌బుక్స్, డిజీ తరగతి గది ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా, ఇంగ్లిష్ పరిజ్ఞానం పెంపొందించుకునేలా ఇంటర్‌నెట్ సదుపాయాన్ని కల్పించారు. నృత్య శిక్షణ, ఫ్యాషన్ టెక్నాలజీ, కంప్యూటర్ బోధనకు శిక్షకులను తన సొంత ఖర్చులతో నియమించి మెరుగైన విద్య అందేలా కృషి చేస్తున్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.


విద్యార్థులతో ఎన్ఆర్ఐ ప్రొఫెసర్ రాజశేఖర్


డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితో రాజశేఖర్

పిల్లల బంగారు భవిష్యత్తే ధ్యేయం..



కృష్ణాకాలనీలో పుట్టి పాఠశాల విద్య లేకున్నా.. తల్లిదండ్రులకు తెలియకుండానే దూరవిద్యలో బీయూసీ చదివా. అనుకున్న లక్ష్యం కోసం ఎంటెక్ పూర్తి చేసి ఇంజినీరింగ్ ప్రొఫెసర్ గా అమెరికాలోని న్యూయార్క్ సిటీలో స్థిరపడ్డా. ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్, రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్నా. పేద విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే నా ఆకాంక్ష.

– వంగపాటి రాజశేఖర్, ఎన్ఆర్ఐ

రూ.15 లక్షలు చెల్లించి రత్నమాల కేసరి మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాల నామకరణం



జన్మభూమి సేవలో నర్సింహారెడ్డి..



ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

ఆత్మకూరు(పరకాల): వరంగల్ రూరల్ జిల్లా దామెర మండలం ఊరుగొండలో జన్మించిన ఎన్ఆర్ఐ గొంది నర్సింహారెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. కొంతకాలంగా పుట్టిన ఉమ్మడి ఆత్మకూరు మండలంతోపాటు అనేక గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రులు గొంది మల్లారెడ్డి–నర్సమ్మ పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి స్కూళ్లు, దేవాలయాలు, గ్రంథాలయాలు, పేదలకు జీవనోపాధి కల్పించడం, గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు.

- తాను చదువుకున్న ఆత్మకూరు హైస్కూల్‌కు ఇటీవల రూ.లక్షతో రంగులు వేయించారు.
- రేగొండ మండలం కొడవటంచ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద రూ.30లక్షలతో గెస్ట్‌హౌస్ నిర్మించారు.
- ఆత్మకూరులో పునర్నిర్మాణమవుతున్న వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.50వేలు ఇచ్చారు.
- ఊరుగొండలో బతుకమ్మ విగ్రహం ఏర్పాటుకు రూ.1.30 లక్షలు వెచ్చించారు.
- రూ.22లక్షలతో దామెర చెరువుకట్ట నిర్మాణం చేయించాడు.
- దామెర, ఆత్మకూరు మండలాల్లో ఎల్ఈడీ విద్యుత్‌దీపాల ఏర్పాటుకు రూ.1.60 లక్షలు ఖర్చుచేశారు.
- రూ.20లక్షలతో ఊరుగొండ లక్ష్మీనర్సింహస్వామి గుడిని అభివృద్ధి చేశారు.
- దుర్గంపేట, సీతారాంపురం, దమ్మన్నపేటకు రూ.60వేలతో సోలార్‌లైట్లు ఏర్పాటు చేశారు.
- విద్యార్థులకు జోనల్‌స్థాయి క్రీడాపోటీలు నిర్వహించి రూ.45వేలు వెచ్చించారు.
- ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణకు కోన్ల ఏర్పాటుకు రూ.లక్ష ఇచ్చారు.


ఆత్మకూరు హైస్కూల్‌కు రంగులు వేస్తున్న దృశ్యం


ఆత్మకూరు హైస్కూల్‌కు రంగులు వేస్తున్న దృశ్యం

జన్మభూమికి ఎంత చేసినా తక్కువే..



నేను పుట్టిన ప్రాంతానికి సేవచేయాలనే అమ్మానాన్నల పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేశాను. గ్రామాల ప్రజల అవసరాలను గుర్తించి సదుపాయాలు కల్పిస్తున్నాను. జన్మభూమికోసం ఎంత చేసినా తక్కువే. నా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది.

– గొంది నర్సింహారెడ్డి, ఎన్ఆర్ఐ, ఊరుగొండ

విద్యాభివృద్ధే ధ్యేయంగా...

- పదో తరగతి వరకు మెరుగైన విద్యకు ప్రత్యేక చర్యలు
- కొడుకు, కోడలును స్వగ్రామానికి తీసుకొచ్చి స్ఫూర్తి
- నేలపోగులను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళిక

లింగాలఘణపురం: జనగామ జిల్లా లింగాలఘణపురం మండలంలోని నేలపోగులకు చెందిన ఎన్ఆర్ఐ కేసరి లక్ష్మీనారాయణ స్వగ్రామంలో విద్యాభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారు. ఈయన అమెరికాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పని చేసి రిటైర్డ్ అయి అక్కడే స్థిరపడ్డాడు. అయినప్పటికీ స్వగ్రామంలో తన తల్లిగారైన రత్నమాల కేసరి మెమోరియల్ ట్రస్టును ఏర్పాటు చేసి గత నాలుగేళ్లుగా విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారు. పాఠశాలకు ఎకరంన్నర స్థలాన్ని కొనుగోలు చేసి ఇవ్వడమే కాకుండా చుట్టూ ప్రహరీ నిర్మాణం, ఇంగ్లిష్ మీడియం ఏర్పాటుకు కృషి, బోధనకు ఇద్దరు ప్రైవేట్ టీచర్ల నియామకం చేశారు. రూ.6 లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించి చిన్నారుల బోధనకు పరికరాలను ఏర్పాటు చేశారు. వీటితో పాటు గ్రామంలో ఫ్లోరైడ్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా తాగునీటిని అందిస్తున్నారు. అంతేకాకుండా ఆయన కుమారుడు డాక్టర్ శ్రీకాంత్, అమెరికాకు చెందిన కోడలు డాక్టర్ కేథరిన్‌ను కూడా స్వగ్రామానికి తీసుకొచ్చి గ్రామాభివృద్ధికి సహకరించే విధంగా చేస్తున్నారు.


కొడుకు శ్రీకాంత్, కోడలు కేథరిన్‌తో స్వగ్రామమైన నేలపోగులలో లక్ష్మీనారాయణ


రూ.6 లక్షలతో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించి ఇచ్చిన భవనం

పదో తరగతి వరకు మెరుగైన విద్య

స్వగ్రామానికి చెందిన పిల్లలందరికి పదో తరగతి వరకు మెరుగైన విద్య అందించడమే నా ప్రధాన లక్ష్యం. ఈ దశలోనే విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. అందుకే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నా. ఐదేళ్లలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. నేలపోగుల తర్వాత మరో గ్రామాన్ని తీసుకుంటాం. మా పిల్లలు సహితం ముందుకు వస్తున్నారు.

లక్ష్మీనారాయణ, ఎన్ఆర్ఐ, నేలపోగుల

ఆలయ రంగుల పనులు ప్రారంభం



ఆలయ సాలహారానికి రంగులు వేస్తున్న పెయింటర్లు

ఎస్ఎస్‌తాడ్వాయి (ములుగు): మేడారం సమ్మక్క–సారలమ్మ ఆలయానికి పెయింటింగ్ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. జాతర సందర్భంగా క్యూలైన్లతో పాటు, కొండాయిలోని గోవిందరాజు, పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయాలకు రంగులు వేసేందుకు దేవాదాయశాఖకు ప్రభుత్వం రూ.16 లక్షల నిధులను మంజూరు చేసింది. మంజూరై మూడు నెలలు గడిచిపోయింది. ఆలయాలకు పెయింటింగ్ పనులు తామే చేయిస్తామని అధికారులు.. ఆనవాయితీగా ఆదివాసీల యుకులకే ఇవ్వాలని వారి డిమాండ్ల మధ్య రంగుల పనుల్లో జాప్యం చోటుచేసుకుంది. ఆదివాసీ యువకులు గట్టి పట్టుపడటంతో ఎట్టకేలకు యువకులకే పెయింటింగ్ పనులను అప్పగించడంతో పనులను మోక్షం కలిగింది. పనులు స్థానిక యువకులకు అప్పగించినప్పటికీ పనుల్లో అధికారులు తలదార్చుకోవడంపై వారి తీరుపై యువకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతరలో చేపడుతున్న కోట్ల అభివృద్ధి పనుల్లో జరగని దుర్వినియోగం కేవలం ఆలయ పెయింటింగ్ పనుల్లో జరుగుతుందని అధికారులు భావించి పనుల్లో గత జాతరల్లో లేని నిబంధలను విధించడంపై తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.

సమ్మక్క గద్దె వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



మొక్కుల సందడి





యాట జడతకు ముందు పూజలు, సమ్మక్కకు మొక్కుతున్న ఈడీ సత్యనారాయణ



ఎత్తు బెల్లంతో గద్దెకు వెళ్తున్న భక్తులు

మేడారం ముచ్చట్లు

మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు భక్తులు శనివారం అధిక సంఖ్యలో తరలివచ్చారు. జంపన్నవాగు స్నానఘాట్టాల వద్ద బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ కింద స్నానాలు చేసి తలనీలాలు సమర్పించారు. అనంతరం భక్తులు అమ్మవార్ల గద్దెల వద్ద పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోళ్లు, యాటలను జడత పట్టారు. అనంతరం భక్తులు చెట్ల కింద వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు.

– ఎస్ఎస్‌తాడ్వాయి(ములుగు)



చిన్నారితో గంట కొట్టిస్తున్న తల్లిదండ్రులు

కల్యాణకట్ట కష్టమేనా..!

ములుగు: జంపన్నవాగుపై భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు ఒకవైపే కల్యాణకట్ట ఉండేది. దీంతో ప్రతీసారి భక్తులు ఇబ్బందులు పడేవారు. ఈ సారి ఆ సమస్యను పరిష్కరించేందుకు రెండువారాల క్రితం అప్పటి కలెక్టర్ ఆకునూరి మురళి జాతర పనులను పరిశీలిస్తున్న సమయంలో కొంత మంది భక్తులు జంపన్నవాగుపై ఒకవైపు మాత్రమే కల్యాణ కట్ట (తలనీలాలు సమర్పించే ప్రాంతం)లు ఉండడంతో తమకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని తెలిపారు. కన్నెపల్లి వైపు ఒకటి, రెడ్డిగూడెం వెనకభాగంలో మరొకటి నూతన కల్యాణ కట్టలను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ భక్తుల సూచన మేరకు అదనంగా రెండు కల్యాణ కట్టలకు నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఒక్కో కల్యాణకట్ట నిర్మాణానికి రూ. 18.75 లక్షలు ఖర్చవుతుందని దేవాదాయ శాఖ అధికారులు వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అనూహ్యంగా బదిలీ చేసిన 25 మంది అధికారుల్లో ఎవరూ ఊహించని విధంగా జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ బదిలీ అయ్యారు. దీంతో నూతన కల్యాణకట్టల నిర్మాణ అంశం మరుగున పడింది. కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఇన్‌చార్జి కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ ఇప్పటివరకు మేడారానికి రాలేదు. కల్యాణకట్ట నిర్మాణం కావాలంటే సుమారు 20 నుంచి 25 రోజుల సమయం పడుతుందని దేవా దాయశాఖ అధికారులు చెబుతున్నారు. దీని ప్రకారం రెండు రోజుల్లోపే నిధులు మంజూరు చేయడంతో పాటు టెండర్ సైతం పూర్తి చేయవలసి ఉంది. ఈ సమయంలో గత కలెక్టర్ హామి అమలయ్యే అవకాశం లేదని దేవాదాయశాఖ అధికారులు, పూజారులు, నాయిబ్రాహ్మణ సంఘాలు భావిస్తున్నాయి.



జంపన్నవాగుపై ఏర్పాటు చేసిన కల్యాణ కట్ట

15న మేడారం దిగ్బంధనం

ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్



మాట్లాడుతున్న శ్రీనివాస్

హన్మకొండ చౌరస్తా: సమ్మక్క–సారలమ్మ ఆదాయం ఆదివాసీ లకే చెందాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న మేడారాన్ని దిగ్బం ధించనున్నట్లు ఆదివాసీ సంక్షే మ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి ఆదివాసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు. హన్మకొండ బాలసముద్రం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరుపై తీ వ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివాసీల ఆరాధ్యదైవమైన మేడారంలో తెలంగాణ ప్రభుత్వ పెత్తనం ఏంటని ప్రశ్నిం చారు. ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాలు గల ఆదివాసీల జాతర అయిన సమ్మక్క, సారక్క ట్రస్టు బోర్డులో ఆదివాసేతర, మతస్తులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. జాతర నాటికి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగిస్తూ, వారికిచ్చిన సర్టిఫికెట్లను రద్దు చేయాలని, భవిష్యత్‌లో ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయమని స్వయంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిచో జాతరకు వచ్చే సీఎం, గవర్నర్, మంత్రులను రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. వెంకటేశ్వర్లు, సాగర్, సురేష్, హరికుమార్, సావిత్రి, ముత్తమ్మ, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలుగొద్దు..

- లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యం
- జాతర విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- ఆర్టీసీ ఈడీ సత్యనారాయణ

ఎస్ఎస్‌తాడ్వాయి(ములుగు):

సమ్మక్క– సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగితే ఆర్టీసీ విఫలమైనట్టేనని ఆ శాఖ ఈడీ గరిమిళ్ల సత్యనారాయణ అధికారులను హెచ్చరించారు. శనివారం కరీంనగర్ జోన్ పరిధిలోని వరంగల్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, కొత్త జిల్లాలోని ఆర్ఎంలు, డిప్యూటీ మేనేజర్లు, డీఎంలతో మేడారం ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేసిన కరీంనగర్ జోనల్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ జోన్ పరిధిలోని డిపోల నుంచి బస్సుల సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి ఉన్నతాధికారి వారి పరిధిలో తలెత్తే సమస్యలను కమ్యూనికేషన్ ద్వారా ఉన్నతాధికారులకు అందించి పరిష్కరించుకోవాలన్నారు. ఈసారి జాతరకు కోటి మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా. వీరిలో కనీసం 30 లక్షల మంది భక్తులనైనా ఆర్టీసీ బస్సుల్లో గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు లక్ష్యంగా పని చేయాలన్నారు,



ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీసీ అధికారులు

ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

జాతరలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈడీ సత్యనారాయణ సూచించారు. జాతర సందర్భంగా ఇతర ప్రాంతాల్లోని ఆర్టీసీ బస్టాండ్లలో కూడా భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. బుకింగ్ క్యూలైన్‌ల్లో భక్తులు తొక్కిసలాటకు గురికాకుండా చూ డాలన్నారు. పోలీసులు, ఆర్టీసీ అధికారులు సమన్వయంగా పని చేయాలని సూ చించారు. విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లకు ఆర్టీసీ శాఖకు కూడా నిధులు మంజూరు చేయడం గొప్ప విషయమన్నా రు.

బస్టాండ్‌లో 42 సీసీ కెమెరాలు

జాతర సందర్భంగా 52 ఎకరాల స్థలంలోని ఏర్పాటు చేసిన అలైటింగ్, బోర్డింగ్ బస్టాండ్ ప్రదేశాల్లో 42 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నటు వరంగల్ ఆర్ఎం సూర్యకిరణ్ తెలిపారు. సీసీ కెమెరా ద్వారా కంట్రోల్ రూంలో భక్తుల రద్దీ, అధికారుల పని తీరును మానిటరింగ్ స్క్రీన్‌ల ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. సీసీ కెమెరా ద్వారా భక్తుల రద్దీ పర్యవేక్షణ కోసం జాతరలో విధులు నిర్వర్తించే అధికారుల సెల్‌ఫోన్లకు కూడా కనెక్షన్ ఇచ్చేందుకు సిద్ధం చేస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా రీజినల్ అధికారులతో కలిసి ఈడీ సత్యనారాయణ జాతర సేవలపై ప్రతిజ్ఞ చేశారు. జాతరలో తీసుకోవాల్సిన ఆర్టీసీ సేవల ఏర్పాట్లపై ముద్రించిన కరపత్రాలను అధికారులకు అందించారు. అనంతరం ఆయన అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమావేశంలో ఆర్టీసీ ఈడీఈ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

కళాకారుడికి కన్నీటి వీడ్కోలు


అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

చిట్యాల: మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో శుక్ర వారం ఆత్మహత్య చేసుకున్న ఉమ్మడి జిల్లాల కళాకారుల సంఘం నాయ కుడు, టీఆర్‌ఎస్ మండల నాయ కుడు వీణవంక మహేంద్రాచారి(చిరుచారి) అంత్యక్రియలు శనివారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. గత ఇరువై ఏళ్లేగా వెరైటీ ఆర్ట్ క్రియేషన్స్, చిరంజీవి సేవ ట్రస్ట్, క్లాస్‌మేట్స్‌తో కలిసి హెల్పింగ్ నేచర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వ హించాడని జిల్లా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో నాయ కులు కొక్కుల సదానందం, స్వామి, భద్రయ్య , చేరి రవీందర్, రాయ కోండ, గుర్రం తిరుపతి, శ్రీనివాస్, అల్లం రవిందర్, రంగాచారి, పెరుమాండ్ల సమ్మయ్య, శివకుమార్, స్నేహితులు ముత్యాల మొగిలి, శీలపాక రాజేందర్, కందుల రమేష్, రవి, రాయమల్లు, రాయకోం రయ్య, రమేష్, చిట్యాల, వెంకట్రావుపల్లి(సి) ప్రజలు పాల్గొన్నారు.

నలుగురు ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ల శాశ్వత తొలగింపు

చిట్యాల: మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లను శాశ్వతంగా విధుల నుంచి తొల గించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి త్రివిక్రమరావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ విధుల పట్ల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం, కూలీలకు బిల్లుల చెల్లింపులో జాప్యం, రికార్డులను సక్రమంగా రాయలేదనే కార ణంతో డీఆర్‌డీఓ చంద్రమౌళి మండలంలోని తిర్మలాపూర్, జడల్ పేట, చైన్‌పాక, వెంకట్రా వుపల్లి(బి) గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు కంచర్ల శ్రీనివాస్, బండారి అర్జున్, దాసారపు అనిల్, చంద్రమౌళిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. తొలగింపు పత్రాలను ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఓడిఎఫ్‌పై ఈ నెల 4 నుంచి 17వరకు నిర్వహించనున్న కళాజాత ప్రద ర్శనలను వాయిదా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 17 తరువాత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత ప్రదర్శనలు ఉంటాయన్నారు.

టీయూపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

టేకుమట్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం టీయూపీఎస్ నూతన క్యాలెండర్‌ను మండల విద్యాధికారి ఉప్పు సదాశివరావు ఆవిష్కరించారు. టీయూపీఎస్ మండల అధ్య క్షుడు వంగ సాగర్, ఉపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాస్, భీమన్న, అనిల్, రాజమౌళి, నీలిమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ


శ్రీదేవి
సహాయసంచాలకురాలు
జిల్లా పశు సంవర్ధకశాఖ
అంశం: గాలికుంటు- నివారణ టీకాలు

భూపాలపల్లి రూరల్:

ప్రశ్న : గాలికుంటు ఎలా సోకుతుంది? నివారణ మార్గాలేమిటి?

జవాబు: వైరస్ వల్ల, అనారోగ్యకరమైన జీవాల శ్వాస ద్వారా ఎక్కువగా సోకుతుంది. ఈ వ్యాధి వస్తే సాధారణంగా 104-106 డిగ్రీలు జ్వరం ఉంటుంది. వ్యాధి ప్రబలక ముందే ప్రతి సంవత్సరం టీకాలు వేయించాలి.

ప్రశ్న: టీకాలు ఎప్పుడు వేస్తారు?

జవాబు: డిసెంబర్ చివరి వారంలో ప్రారంభమైంది. ఈ నెల 13 వరకు ముగుస్తుంది.

ప్రశ్న: రైతులకు ఇచ్చే సూచనలు?

జవాబు: గోపాల మిత్రలు గ్రామాల్లో తిరుగుతూ టీకాలు వేస్తు న్నారు. గ్రామల్లో ప్రతి పశువుకు టీకాలు వేయించాలి.

గోధుమకుంట భూముల్లో వరినాట్లు..



టేకుమట్ల: మండలంలోని వెల్లంపల్లి గ్రామంలోని గోధుమ కుంటలో ఉన్న ఏక్ ఫసల్ పట్టా భూముల్లో రైతులు రబీలో వరినాట్లను వేసుకుంటున్నారు. వర్షాకాలంలో సరైన వర్షాలు లేకపోవ డంతో రబీ ప్రారంభంలోనే చెరువులోని నీరు పూర్తిగా అడుగంటింది. చెరువు మట్టి సారవంతం కావడంతో పంటలు బాగా పండుతాయని, వేరే చోట ఉన్న వ్యవసాయ బావులు, బోర్ల నుంచి నీటిని తెచ్చి పంటలకు వినియోగించు కుంటామని వారు తెలిపారు.

న్యూస్ బాక్స్

పట్టాదారులకే ఇళ్లు మంజూరు చేయాలి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాగర్

చిట్యాల: మండలంలోని జూకల్లు, వల్లగ రిగె గ్రామాలలో గతంలో ఇచ్చిన నివేశన స్థలాల పట్టాదారులకే ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేసి నిర్మిం చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొర్రె సాగర్ కోరారు. జూకల్లు గ్రామంలో పట్టాదారులు చేపడుతున్న నిరహార దీక్ష శిబిరాన్ని సాగర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పిట్ట సురేష్‌బాబు, గ్రామ ఉప సర్పంచ్ మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి పర్లపల్లి భద్రయ్య, నాయకులు పెరుమాండ్ల రవీందర్, దామెర రాజు, చాడ ఆనంద్‌రెడ్డి, భూసాధన కమిటీ అధ్య క్షులు దొంతి రాంరెడ్డి, సభ్యులు భద్రక్క, బొందక్క, సరోజన, రవి, మల్లయ్య, రవిందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

అసమర్థ పాలకులకు గుణపాఠం తప్పదు

ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ గండ్ర


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న గండ్ర

టేకుమట్ల: టీఆర్‌ఎస్ అసమర్థ పాలనకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని ప్రభుత్వ మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. 'మన ఊరికి-మన గండ్ర రమణన్న' కార్యక్రమం లో భాగంగా శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో రామకిష్టాపూర్(వి)లో పర్యటించారు. గ్రామం లోని ప్రతీ ఇంటికీ తిరిగి వారి సమస్యలను, గ్రామ అభివృద్ధిపై సమగ్ర విషయాలను ప్రజలన డిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

రైతులకు న్యాయం చేయాలి..

ఖరీఫ్‌లో పంటలకు (గులాబి రంగు) కేసీఆర్ పురుగు తో రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారని, పత్తి, కంది, మిరప రైతులు మద్దతు ధర లేక ప్రభుత్వాల అసమర్థ పాలనతో అప్పుల పాలయ్యారని, రైతులకు ఎకరానికి రూ.4000వేలు ఇస్తాననన్న కేసీఆర్ వచ్చే సంవత్సరం అయితే ఎలక్షన్ల కోసం అనుకుంటారు కాబట్టి ఇప్పుడు వారికి అందిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చి ఆదుకోవాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండెల స్నేహలత, వైస్ ఎంపీపీ సట్ల కొంరయ్య, స్థానిక ఎంపీటీసీ భీంపెల్లి సంధ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు అచ్చె స్వామి, బిక్కినేని సంపత్‌రావు, వైనాల రవిందర్, సట్ల రవిగౌడ్, పెరుమాండ్ల మొగిళి, తోడేటి రవిందర్, అన్వర్‌పాష, లక్ష్మణ్, శ్రీనివాసరావు, ఐలయ్య, అక్రం, కోటగిరి సతీష్, ఆకెపు సంపత్, ఈర్ల సతీష్, నానవేని శ్రీకాంత్, పైడి, మేకల తిరుపతి, మేకల వెంకటేష్, మాట్ల వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(వి) గ్రామం లో శనివారం 'మన ఊరికి-మన గండ్ర రమణన్న' కార్య క్రమంలో భాగంగా గ్రామానికి చెందిన బీజేపీ, టీఆర్ ఎస్ నాయకులు మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమ ణారెడ్డి, మండల అధ్యక్షులు రెడ్డి మల్లారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గర్మిళ్ళపల్లి గ్రామానికి చెందిన లైశెట్టి లస్మయ్య, ద్వారకపేటలో చేపూరి కనుకయ్య, పెండెల రాయమల్లు వెంకట్రావుప ల్లి, మొట్లపల్లిలో రమేష్, ఎంపేడులో కాసిడి రాధమ్మ, తోడేటి లక్ష్మి, వెల్లంపల్లిలో గోపిశెట్టి కనకమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

ఇళ్ల కోసం మహిళల ఆందోళన

మొగుళ్లపల్లి: డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అనర్హులను ఎంపిక చేశారని మండ లంలోని వేములపల్లి గ్రామంలో ఇండ్ల కోసం కేటాయించిన స్థలంలో ఆ గ్రామానికి చెందిన కొంత మంది మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్లకార్డులతో ఆందోళనకు దిగారు. పథకంలో భాగం గా 40 మందిని ఎంపిక చేశారని కాగా అందులో కొంతమంది అనర్హులున్నారని వారు ఆరోపించారు. దీనిపై పలుమార్లు రెవిన్యూ అధికారులకు విన్న వించినా ఎలాంటి స్పందనాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రీ సర్వే నిర్వహించి అర్హులను ఎంపిక చేసి ఇళ్లు నిర్మించాలన్నారు. రీ సర్వే నిర్వ హించే వరకు ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేప ట్టకుండా అడ్డుకుంటామని వారు తెలిపారు.

వాసవి క్లబ్ సేవలు విస్తరించాలి

● క్లబ్ గవర్నర్ పవిత్రం శ్రీనివాస్

మల్హర్: వాసవి క్లబ్ సామిజిక సేవలను మరింత విస్త రింప చేయాలని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ పవిత్రం శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రం తాడిచర్ల వెంకటే శ్వర ఆలయంలో శనివారం గవర్నర్ శ్రీనివాస్ అధ్య ర్యంలో వాసవిక్లబ్ మండల నూతన కమిటీని ఎన్ను కున్నారు. మండల అధ్యక్షుడిగా కోటగిరి శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కోడిమ్యాల భాస్కర్, కోశాధి కారిగా ఐత శ్రీనాథ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమం లో డిప్యూటీ గవర్నర్ కుక్కడపు వెంకటేశ్వర్లు, రీజనల్ సెక్రెటరీ రేపాల హరీష్, క్యాబినెట్ అడిషనల్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్, క్లబ్ సభ్యులు అశోక్, ఒల్లాల ప్రసాద్, నరేష్, రమేష్, రాముర్తి, శ్రీనివాస్, పవన్‌కు మార్ తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా విజేందర్‌రెడ్డి

మహాముత్తారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత స్కూల్ అసిస్టెంట్‌గా విధు లు నిర్వహిస్తున్న పల్లె విజేందర్‌రెడ్డిని తెలంగాణా టీచర్స్ యూనియన్ (టీటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షు డిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కార్యా లయంలో నియామక పత్రాన్ని అందజేశారు.

మృతుల కుటుంబాలకు 'గండ్ర' పరామర్శ

గణపురం: మండలంలో పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను టీఆర్‌ఎస్ రాష్ట్ర నేత గండ్ర సత్యనారాయణ రావు శనివారం పరామర్శిం చారు. ధర్మరావుపేటలో శుక్రవారం విద్యుదాఘాతంతో మృతి చెందిన రైతు గిరిబాబు మృతదేహానికి నివాళు లు అర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన చిర్ర సురేష్ కుటుంబాన్ని , మండలంలోని మైలారం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ ముత్యాల రాజయ్య భార్య రాధమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట నాయకులు ఎండీ చోటేమియా, గోపాల్, గుర్రం సదానందం, పోశాల మహేష్, నేర్లె రాజు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు నాయకుల పరామర్శ

శాయంపేట: ఇటీవల మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుం బాలను మాజీ చీఫ్‌విప్ గండ్ర వెంకటరమణారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు గండ్ర సత్య నారాయణరావు వేర్వేరుగా పరామర్శించా రు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మెతుకు తిరుప తిరెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్, రవి తదితరులున్నారు.

‘భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..’



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.



6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం

సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం

నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషింతుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!
పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!
భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వానమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**
ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాఃపూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!
భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**
ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!
భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు ‘శ్రీకాళహస్తి మహాత్మ్యం’. రాయల ఆస్థానంలో ఉండి కూడా ‘రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం’ అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(**మూలం:** భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన ‘రాఘవ యాదవ పాండవీయం’ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన ‘సుభాషిత త్రిశతి’ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన ‘భక్త రామదాసు’గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. ‘ధర్మపురి రామాయణం’ అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం’ అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. ‘అవధాని శశాంక, ఆశుకవితా కేసరి’ అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం’ అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. ‘శతక మధురిమ’ పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1.

భండన	భీముఁడా	ర్తాజన	బాంధవుఁ
U I I	U I U	I I I	U I I
డుజ్వల	బాణతూ	ణకో	
U I I	U I U	I U	

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2.

ఊరూరం	జనులె	ల్ల భిక్ష	మిడరో
U U U	I I U	I U I	I I U
యుండంగ	హల్గల్గ	వో	
U U I	U U I	U	

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Special Awareness

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి






పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

Snowfall

జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం | జనవరి | 7 | 2018
సాక్షి

నాపాక ఆలయం అద్భుతం

- సింగరేణి జీఎం ఎస్‌ఓ–2 పద్మనాభరెడ్డి
- ప్రత్యేక పూజలు చేసిన సంస్థ అధికారులు



చిట్యాల : నాపాక ఆలయం వద్ద సింగరేణి అధికారులు



రేగొండ : సింగరేణి అధికారులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ

చిట్యాల (భూపాలపల్లి): నాపాక ఆలయం అద్భుతంగా ఉందని సింగరేణి జీఎం ఎస్‌ఓ–2 పద్మనాభరెడ్డి అన్నారు. మండలంలోని నైన్‌పాక గ్రామ శివారు నాపాక ఆలయాన్ని శనివారం సింగరేణి జీఎం ఎస్‌ఓ–2 పద్మనాభరెడ్డి, ఫైనాన్స్ విభాగం అధికారి కిషన్‌రావు, డీఎం పర్సనల్ మేనేజర్ రాజేంద్రకుమార్, ఈఈ బాలరాజు, ఎస్టేట్ ఆఫీసర్ శివకుమార్, భూపాలపల్లి నగర పంచాయతీ చైర్మన్ బండారి సంపూర్ణరవి సందర్శించారు. ఆలయంలో అర్చకులు ప్రభాకారచార్యులు వారితో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా జీఎం పద్మనాభరెడ్డి మాట్లాడుతూ ఆసియాఖండంలోనే అతి పురాతన పుణ్య క్షేత్రమని అభివర్ణించారు. ఏకశిలపై నాలుగు వైపుల నాలుగు దేవతామూర్తుల విగ్రహాలు, నాలుగు వైపుల ముఖ ద్వారాలు, గాలి గోపురం ఉండడం ఎక్కడ చూడలేదన్నారు. సింగరేణి ద్వారా ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని జీఎం పద్మనాభరెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు స్థలాన్ని కూడ పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏరుకొండ గణపతి, డైరెక్టర్లు పెద్దమ్మల రమేష్, దుద్దుకురి పుష్పలీల, జంబుల గంగమ్మ, నూక రాజు, కట్టగోల్ల రాజు, రజబెల్లి, నక్క భాస్కర్, ఈర్ల మల్లక్క, కంచర్ల రాములు, రాయరాకుల రమేష్, జిలానీ, కుసుంబ సాంబయ్య , కావాటి సమ్మయ్య, రమణాచారి, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కొడవటంచ ఆలయంలో పూజలు

రేగొండ: మండలంలోని కొడవటంచ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయాన్ని శనివారం సింగరేణి అధికారులు సందర్శించారు. రూ.75 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆలయ పరిసరాలను సింగరేణి జనరల్ మేనేజర్ పద్మనాభరెడ్డి పరిశీలించారు. ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్‌రావు, పూజారులు బుచ్చమాచార్యులు ,శ్రీనివాసాచార్యులు, శ్రీనాథాచార్యులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేయించారు, రాజేశ్వర్‌రావు, ఆలయ సిబ్బంది ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పద్మనాభరెడ్డి మాట్లాడుతూ సింగరేణి నిధులతో కొడవటంచ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆదేశించారని తెలిపారు. రూ.75 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆలయాన్ని పరిశీలించేందుకు వచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కిషన్‌రావు, సిగరేణి సిబ్బంది రాజేందర్, బాలరాజు, టీఆర్‌ఎస్ భూపాలపల్లి నాయకులు బండారి రవి, ఈఓ సులోచన, ఆలయ కమిటీ సభ్యులు మైస సుమలత, భిక్షపతి, పబ్బ వెంకన్న, కట్ల రవీందర్, సూర నర్సింగారావు, మిడిమిళ్ల రాజయ్య, ఆలయ సిబ్బంది మహిపాల్, రవి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు హెచ్‌ఎం రమేష్‌నాయక్



నిర్వాహకుల నుంచి బహుమతి అందుకుంటున్న రమేష్‌నాయక్

కాటారం: మండలంలోని ఆదివారంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న రమేష్‌నాయక్ అథ్లెటిక్ హైజంప్ విభాగంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల మాస్టర్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంచిర్యాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో రమేష్‌నాయక్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. దీంతో నిర్వాహకులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు రమేష్‌నాయక్ తెలిపారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రియాంక



ప్రియాంకను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రేగొండ: మండలంలోని బాగిర్థిపేట ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదవుతున్న ప్రియాంక రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కొల్లూరి వెంకన్న, పీఈటీ సూదం సాంబమూర్తి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రియాంక పాల్గొనున్నట్లు వారు పేర్కొన్నారు. కాగా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ప్రియాంకను శనివారం పాఠశాలలో హెచ్‌ఎం కొల్లూరి వెంకన్న, పీఈటీ సూదం సాంబమూర్తి ఉపాధ్యాయులు అభినందించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ సూర రవి, ఆనందం, నట్‌రాజ్, నరేష్ పాల్గొన్నారు.

శుభానంద అమ్మవారికి బంగారు వడ్డాణం

రూ.11 లక్షలతో తయారు చేయిస్తున్న ఏఎమ్మార్ సంస్థ ఎండీ



నమూనా బంగారు వడ్డాణం

కాళేశ్వరం(మంథని): పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలోని శుభానందదేవి (పార్వతి) అమ్మవారికి ఏఎమ్మార్ సంస్థ ఎండీ మహేశ్వర్‌రెడ్డి బంగారు వడ్డాణం తయారు చేయిస్తున్నట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్‌లోని జ్యూవెల్లరీ దుకాణంలో శనివారం రూ.11 లక్షలతో బంగారు వడ్డాణం తయారీకి ఇచ్చినట్లు పేర్కొన్నారు. త్వరలో అమ్మవారికి అలంకరించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ఏఎమ్మార్ సంస్థ మల్హార్ మండలం తాడిచర్లలో బొగ్గు వెలికితీత పనులతోపాటు కన్నెపల్లి పంపుహౌస్‌లో పలు పనులు చేస్తోంది.

ల్యాంపు రూం మజ్దూర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియాలో కొంతకాలంగా ల్యాంపు రూంలలో మజ్దూర్లుగా పనిచేస్తున్న వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రత్నం సమ్మిరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని ఏళ్లుగా ఏరియాలోని పలు గనుల్లో ల్యాంపు అటెండెంట్, సీఎస్‌ఎల్, ఎల్‌ఆర్‌ఎఫ్‌లు ఎంతో మంది పదవి విరమణ చేశారని తెలిపారు. వారి స్థానంలో కొన్నేళ్లుగా యాక్టింగ్ చేస్తున్న జనరల్ మజ్దూర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు కె.నర్సింగరావు, ధరియాసింగ్, అశోక్, శ్రీనివాస్, సిరంగి రాజయ్య, ఎల్లయ్య, అయిలుమల్లు, కృష్ణ, ఎస్‌కే హుస్సేన్, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరికి గణిత జ్యోతి పురస్కారాలు

భూపాలపల్లి అర్బన్: జిల్లాలో ఇద్దరు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి గణిత జ్యోతి పురస్కారాలకు ఎంపికయ్యారు. మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయురాలు కె.అరవింద, ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పి.రమేష్ ఈ అవార్డులకు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం, గణిత ఉపాధ్యాయుడు గుడిపెల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11వ తేదీన హైదరాబాద్‌లో వీరికి పురస్కారాలు ప్రదానం చేయనున్నారు.

చలితో గజగజ



చలిలో బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

భూపాలపల్లి అర్బన్: గత నెల రోజుల నుంచి చలి రోజురోజుకి పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో పది నుంచి 15 సెల్సియస్ డిగ్రీలకు పడిపోతున్నాయి. జిల్లాలో అటవీ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు చలికి వణికి పోతున్నారు. శనివారం 15 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. తెల్లవారు జామున పొగ మంచు కమ్ముకోవడంతో పాటు ఈదుర గాలులు వీస్తుండటంతో జనం బయటకు వెళ్లేందుకు వెనకడుగు వేస్తున్నారు. చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతుండగా శ్వాసకోస, చర్మ వ్యాధులు సోకుతుండటంతో జనం భయాందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో కనిష్టంగా ఉష్ణోగ్రలు నమోదయ్యే అవకాశం ఉంటుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. సాయంత్రం 6 గంటల నుంచే చలి వణికిస్తుంది. తెల్లవారి 9 గంటల వరకు కూడా చలి ఎక్కువగానే ఉంటుంది. తప్పనిసరి పరిస్థితుల్లో వెల్లక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. చలిలో సైతం సింగరేణి కార్మికులు రాత్రి 11 గంటలకు, ఉదయం 6 గంటల విధులకు వెళ్తున్నారు.

ప్రత్యామ్నాయం వైపు..

చలి తీవ్రత నుంచి రక్షించుకునేందుకు వివిధ రకాల ప్రత్యామ్నయ చర్యలు తీసుకుంటున్నారు. స్వెటర్లు, మఫ్లర్లు దరిస్తున్నారు. వెచ్చని రగ్గులను కప్పుకుంటే తప్పా రాత్రి వేళల్లో చలి ఆగడం లేదని ప్రజలు అంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో అగ్గి మంటలను పెడుతూ చలికాగుతున్నారు.

సమస్యల పరిష్కారానికి 'దర్బార్'

ఎస్పీ భాస్కరన్



హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బంది



మాట్లాడుతున్న ఎస్పీ భాస్కరన్

కోల్‌బెల్ట్: పోలీసు సిబ్బంది శాఖాపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే దర్బార్ నిర్వహించినట్లు జరిగిందని ఎస్పీ ఆర్.భాస్కరన్ అన్నారు. జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో పోలీసులు, కానిస్టేబుళ్లు, హోంగార్డులతో శనివారం ఎస్పీ దర్బార్ నిర్వహించారు. పోలీసు సిబ్బందితో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్.భాస్కరన్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అలాగే విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే పోలీసు సిబ్బందికి నెలనెలా రివార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో డీఎస్పీలు, ఆర్‌ఐలు, సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా పోలీసు సిబ్బంది, అధికారులు మేడారం జాతరను విజయవంతం చేయాలని కోరారు. అడిషనల్ ఎస్పీ రాజమహేంద్రనాయక్, భూపాలపల్లి డీఎస్పీ కిరణ్‌కుమార్, డీపీఓ సూపరింటెండెంట్ శ్రీనివాస్, యుగేందర్, సీసీ ఫసియొద్దీన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్, అరుణ్‌కుమార్, స్వామి, సతీష్, ఆర్‌ఎస్సైలు థామస్‌రెడ్డి, ధరణికుమార్, కానిస్టేబళ్లు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీపీపీని అగ్రభాగాన నిలపాలి

సీఎండీ ఎన్. శ్రీధర్ పిలుపు

గోదావరిఖని(పెద్దపల్లి): మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నాలుగో స్థానాన్ని సాధించడంపై అభినందనలు తెలుపుతూ ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలోనే అగ్రభాగాన నిలపడానికి అధికారులు, ఉద్యో గులు కృషి చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ నెలలో ఎస్‌టీపీపీలోని యూనిట్–1 ప్లాంటు 100 శాతం పీఎల్‌ఎఫ్, యూనిట్–2 ప్లాంటు 99 శాతం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో స్టేషన్ సాధించిన 99.5 శాతం పీఎల్‌ఎఫ్‌తో ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన తొమ్మిది నెలల కాలానికి 90 శాతం సగటు పీఎల్‌ఎఫ్‌కు ఎస్‌టీపీపీ ఎదిగిందన్నారు. తద్వారా దేశంలోని అత్యుత్తమ 25ప్లాంట్ల జాబితాలోనాలుగో స్థానం సాధించగలిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలల్లో కూడా మంచిగా పనిచేసి అత్యుత్తమ పీఎల్‌ఎఫ్‌తో దేశంలోనే నంబర్ 1 స్థానానికి ఎదగాలన్నారు. అలా అయితే అటు సింగరేణికి, ఇటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమవుతుందన్నారు. ప్లాంటు ప్రారంభం నుంచి ఇప్పటివరకు 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో పూర్తి సామర్థ్యంతో ప్లాంటు నుంచి విద్యుత్ ఉత్పత్తి జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న సీఎండీ ఎన్.శ్రీధర్

సోలార్ ప్లాంటు ఏర్పాటుకు ఆదేశం...

సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పనున్న సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కూడా సమీక్షించిన సీఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఅండ్‌ఎం డైరెక్టర్ ఎస్.శంకర్, చీఫ్ కో–ఆర్డినేటర్ ఎల్.లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్ సూర్, చీఫ్ ఓఅండ్‌ఎం జేఎన్ సింగ్, ఎస్‌టీపీపీ జీఎం బి.రాజేష్, ఎఫ్ అండ్‌ఏ జీఎం నర్సింహమూర్తి, సివిల్ జీఎం వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేఓసీలో రోజుకు 14వేల టన్నుల బొగ్గు

టేకులపల్లి(కొత్తగూడెం): కోయగూడెం ఓపెన్‌కాస్టు పిట్1లో రోజుకు 14వేల టన్నుల బొగ్గు అందుబాటులో ఉంటుందని ప్రాజెక్టు ఆఫీసర్ కాకురు వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం కేఓసీలోని సమావేశ మందిరంలో కోల్ ట్రాన్స్‌పోర్టు గుమస్తాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కావాల్సినంత బొగ్గు అందుబాటులో ఉంటున్నందు వల్ల లారీలు, టిప్పర్లను సకాలంలో సిద్ధంగా ఉంచాలని కోరారు. వాహనాలు ఆలస్యం కావడం వల్ల రవాణాలో ఇబ్బంది అవుతుందని అన్నారు. ప్రస్తుతం కేఓసీలో జీ13, జీ17 బొగ్గు అందుబాటులో ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ వీసం కృష్ణయ్య, అధికారులు మధుసూదన్, రత్నం, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీఓ వేణుగోపాల్

జీడీకే –1 మంటలు

- గనిలోకి గాలి సరఫరా నిలిపివేత
- ముందు జాగ్రత్తగా కార్మికులను పైకి తీసుకొచ్చిన అధికారులు

గోదావరిఖని(పెద్దపల్లి): సింగరేణి రామగుండం రీజియన్‌లోని తొలి గని జీడీకే–1 గనిలో శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. 4 గంటల సమయంలో గనిలోపలి నుంచి చెడుగాలి బయటకు పంపించే 3 లక్షల హెచ్‌పీ సామర్థ్యం గల మెయిన్ మెకానికల్ వెంటిలేటర్ నుంచి ఒక్కసారిగా దట్టంగా పొగ వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై ఫ్యాన్‌ను నిలిపివేసి గనిలో రెండో షిఫ్టు విధులు నిర్వహించేందుకు వెళ్లిన 180 మంది కార్మికులను ముందస్తుగా పైకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి పర్యవేక్షణలో యైటింక్లయిన్‌కాలనీ, మందమర్రి నుంచి వచ్చిన రెస్క్యూ బృందాలు అవసరమైన రక్షణ చర్యలు చేపడుతున్నాయి.

కార్బన్ మోనాక్సైడ్ విడుదల..

జనగామ గ్రామ శివారులో 1961లో ప్రారంభమైన జీడీకే– 1 గనిలో వివిధ ఏరియాల్లో బొగ్గు ను వెలికి తీస్తూ వస్తున్నారు. పూర్వపు రోజుల్లో కేవింగ్ పద్ధతిలో బొగ్గును వెలికితీసిన అనంతరం ఏర్పడిన ఖాళీ స్థలాలను సిమెంట్ బిల్లల తో గోడలు నిర్మించి వదిలిపెట్టేవారు. (ప్రస్తుతం స్టోవింగ్ పద్ధతిలో బొగ్గు తీస్తూ ఖాళీ ప్రదేశంలో ఇసుకను నింపుతున్నారు.) ఇలా గనిలోని నాలుగో పొరలో 8వ, 10వ లెవల్‌లో కేవింగ్ పద్ధతిలో గోడలు నిర్మించారు. అయితే అప్పుడప్పుడు ఆ గోడలకు లీకేజ్ ఏర్పడి బయట ఉన్న ఆక్సిజన్‌తో చర్య జరిగి గోడలోపల ఉన్న బొగ్గు, కేబుల్ మండి కార్బన్ మోనాక్సైడ్‌ను విడుదల చేస్తాయి. ఈ క్రమంలో కొద్దికొద్దిగా వచ్చిన మంటలు ఒక్కసారిగా పెద్దవిగా మారిపోయి పొగచూరుతాయి. గని నుంచి చెడుగాలిని బయటకు పంపించే ఫ్యాన్ ద్వారా ఈ పొగతో కూడిన సీఓ–3 కూడా బయటకు వస్తుంది. శనివారం సాయంత్రం కూడా జీడీకే–1గనిలో కూడా అదే జరిగింది. ఈ విషయాన్ని గమనించిన ఫ్యాన్ ఆపరేటర్ సమాచారాన్ని గని అధికారులకు చేరవేశారు. ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి, ఎస్‌ఓటు జీఎం ఎం.త్యాగరాజు, ఏజంట్లు సాంబయ్య, మనో హర్, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమాధికారు లు, రక్షణాధికారులు, ఏరియా ఆస్పత్రి వైద్య లు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు ఫ్యాన్‌హౌస్ వద్దకు చేరుకుని తగు చర్యలు చేపట్టారు. 2002లో కూడా ఇదే గనిలోని ఓ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. అయితే ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యంగా వల్లనే జరిగిందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. అధికారులెవరు గనిలోకి సరిగ్గా దిగకపోవడం, తనిఖీలు చేయకపోవడం, రక్షణ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.



గనిలోపలి నుంచి బయటకు వచ్చి అవుట్ మస్టర్ వేయించుకుంటున్న కార్మికులు

‘వయో’ బెంగ

నోటిఫికేషన్‌లో వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల వేడుకోలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం గతేడాది వివిధ ట్రేడులకు సంభందించి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పొందుపర్చిన వయోపరిమితిపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. 515 పోస్టుల భర్తీకోసం యాజమాన్యం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అందులో వయోపరిమితి 30+5గా ఇవ్వడంతో తెలంగాణ ప్రాంత నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలైన టీఎస్‌పీఎస్సీ, డీఎస్సీ, టీజెన్కో ఫారెస్ట్, టీఎస్ ఎంపీడీసీఎల్ నోటిఫికేషన్‌లో జనరల్ వారికి 35+5 వయోపరిమితిగా నిర్ణయిస్తున్నారు. దీనికి ప్రకారమే ఖాళీల భర్తీలను కూడా చేస్తున్నారు. అయితే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో కూడా అదే వయోపరిమితిని నిర్ణయించాలని అభ్యర్థులు కోరుతున్నారు. అంతేకాకుండా 190 జీఓ ప్రకారంగా ప్రభుత్వరంగ పరిశ్రమల్లో 35+5 వయోపరిమితి ప్రకారంగా ఉద్యోగ అవకాశం కల్పించాలనే నిబంధన ఉంది. యాజమాన్యం కూడా ఆ జీఓను అమలు చేయాలనేది వారి వాదన. వయోపరిమితిని పెంచి తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు ఒక అవకాశం కల్పించాలని టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు రుద్రంపూర్‌కు చెందిన నిరుద్యోగులు ఇప్పటికే వినతిపత్రం కూడా అందజేశారు. సుమారు 16 సంవత్సరాల తరువాత ఇంత ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలను ఇచ్చిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది కానీ ఈ వయసు నిబంధనల వల్ల కార్మికుల పిల్లలమైన తమకు నష్టం వాటిల్లుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో తాము కోర్టును కూడా ఆశ్రయించామని, తమ విన్నపాన్ని ఆలకించి వయోపరిమితిని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికుల పిల్లలు ఎంపీ కవితను వేడుకున్నారు.


కల్వకుంట్ల కవితకు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు (ఫైల్)

అమలుకు నోచుకోని హామీలు

ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య

గోదావరిఖని(పెద్దపల్లి): ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 8వ తేదీన హైదరాబాద్ ప్రగతిభవన్‌లో సింగరేణి కార్మికులకిచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య అన్నారు. హామీల అమలు జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11న గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద, 17వ తేదీన జీఎం కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వై.గట్టయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కారుణ్య నియామకాలు, రూ.10 లక్షల వడ్డీలేని ఇంటి రుణం, మారు పేర్ల క్రమబద్ధీకరణ, ఏసీల బిగింపునకు ఉచిత విద్యుత్, ఉద్యోగవిరమణ పొందిన కార్మికులకు బకాయిల చెల్లింపు, సీఎంపీఎఫ్ రికవరీ, సీఎంపీఎఫ్ పాసు పుస్తకాలు, ఉద్యోగ విరమణ పొందిన రోజే గ్రాట్యూటీ, పెన్షన్ పత్రాల అందజేత, గనుల వారిగా ఉన్న ఖాళీల భర్తీ, లీవు ఎన్‌క్యాష్‌మెంట్, మెడికల్ బోర్డు సమావేశం ఏర్పాటు, తదితర హామీలను పరిష్కరించాలని ఈ ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. కాగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలిచి మూడు నెలలు పూర్తయినా గనులపైకి నాయకులు రావడంలేదన్నారు. కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. డిప్యూటీ సీఎల్‌సీ నుంచి లేఖ రాలేదనే కారణం చూపుతున్నారని, ఇది సరైంది కాదన్నారు. కార్మిక సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకే ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రాజరత్నం, జాకబ్, రంగు శ్రీను, గండి ప్రసాద్, తాళ్ళపెల్లి మల్ల య్య, ప్రభుదాస్, బి.కనకయ్య, పరమాత్మ, బండి మల్లేశ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వై.గట్టయ్య



పొంచి ఉన్న ప్రమాదం



మహాముత్తారం: మండల కేంద్రంలోని ప్రధాన వీధిలో విద్యుత్ తీగల సమీపంలో ఎండిపోయిన తాటి చెట్టు ప్రమాదకరంగా ఉంది. ఈదురు గాలులు వీచే సమయంలో చెట్టు కూలి.. తీగలపై పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎండిన చెట్టును తొలగించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

లోకల్ వాయిస్

పాఠశాల సమయంలో బస్సు నడిపించాలి



మహాముత్తారం: భూపాలపల్లి జిల్లా కేంద్రం నుంచి రోజు ఉదయం సాయంత్రం ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నారు. అదే క్రమంలో ఇక్కడి విద్యార్థులకు అనువుగా ఉండే విధంగా ఉదయం సాయంత్రం పాఠశాలల సమయంలో ఆర్టీసీ బస్సును నడిపించి విద్యార్థులకు సౌకర్యం కల్పించాలి.

– ముక్కెర సురేష్, విద్యార్థి, ములుగుపల్లి

వాసవీ క్లబ్ సేవలు విస్తరించాలి

- క్లబ్ గవర్నర్ పవిత్రం శ్రీనివాస్



మాట్లాడుతున్న శ్రీనివాస్

మల్హర్: వాసవి క్లబ్ సామిజిక సేవలను మరింత విస్తరింప చేయాలని వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ పవిత్రం శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రం తాడిచర్ల వెంకటేశ్వర ఆలయంలో శనివారం గవర్నర్ శ్రీనివాస్ అధ్వర్యంలో వాసవిక్లబ్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కోటగిరి శివకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కోడిమ్యాల భాస్కర్, కోశాధికారిగా ఐత శ్రీనాథ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ గవర్నర్ కుక్కడపు వెంకటేశ్వర్లు, రీజనల్ సెక్రెటరీ రేపాల హరీష్, క్యాబినెట్ అడిషనల్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్, క్లబ్ సభ్యులు అశోక్, ఒల్లాల ప్రసాద్, నరేష్, రమేష్, రాముర్తి, శ్రీనివాస్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుది దశకు చేరిన 'ప్రక్షాళన'

- త్వరలోనే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు
- తీరనున్న రైతుల సమస్యలు



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

మహాముత్తారం:

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరికార్డుల ప్రక్షాళన మండలంలో తుది దశకు చేరుకుంది. సెప్టెంబర్ 15న ప్రారంభమైన భూరికార్డుల ప్రక్షాళన మండలంలో మొత్తం 22 రెవెన్యూ గ్రామాల్లో కొనసాగింది. రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లో పది రోజుల చొప్పున సదస్సుల ద్వారా రైతులకు ఫాం 1బీ లను అందజేసి వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. రికార్డుల శుద్ధీకరణను డిసెంబర్ నెల నాటికి పూర్తి చేశారు. మండలం 42,024 ఎకరాల సాగు భూమి ఉండగా 1,01,024 వ్యవసాయేతర భూమి ఉన్నట్లు రికార్డుల్లో తేలింది. దీంతో పాటు మండలంలో 1395 మంది ఖాతాదారులు ఉన్నారు. వీరికి సంబంధించిన భూముల రికార్డుల ప్రక్షాళన చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అసైన్డ్ భూముల క్రయవిక్రయాలకు సంబంధించి 540 ఎకరాల 24 గుంటల భూమి ఉన్నట్లు గుర్తించారు. ఆయా భూముల్లో సర్వేనంబర్‌లో ఎక్కువగా తప్పులు ఉండగా వాటిని సరిచేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలో 830 ఎకరాల 39 గుంటలు అటవీ భూమి ఉన్నట్లు గుర్తించారు. గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళన పూర్తి చేసి ఆన్‌లైన్‌లో 1బీ వివరాలను నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు నూతన మాన్యువల్ పహాణీల నమోదు చేపడుతుండగా ఈ నెల 10లోపు మండలాన్ని భూసమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలను చేపడుతున్నారు.

10 లోపు పూర్తిచేస్తాం..



ప్రభుత్వ ఆదేశానుసారం చేపట్టిన భూశుద్ధీకరణ కార్యక్రమం సిబ్బంది సహకారంతో ఈ నెల 10లోపు వంద శాతం పూర్తికానుంది. ఇప్పటికి ఆన్‌లైన్‌లో 1బీ నమోదు తోపాటు నూతన మాన్యువల్ పహాణీల నమోదును పూర్తి చేస్తున్నాం. ప్రభుత్వం కొత్తగా అందజేసే పట్టాదారు పాసుపుస్తకాలను, సబ్సిడీని రైతులకందించేందుకు సిద్ధంగా ఉన్నందున అవసరమైన చర్యలను పూర్తి చేస్తాం. ప్రభ్వుతం నుంచి ఆదేశాలు అందిన వెంటనే కొత్త పాసు పుస్తకాలను సైతం అందించేందుకు పూర్తి స్థాయిలో రికార్డుల ప్రక్షాళన సిద్ధం చేస్తున్నాం.

– కిశోర్‌కుమార్, తహసిల్దార్ మహాముత్తారం

గాలికుంటు సోకకుండా టీకాలు

పశువైద్యాధికారి రాజబాపు



బెగులూరులో పశువులకు టీకాలు వేస్తున్న అధికారులు

మహదేవపూర్: వాతావరణంలో వస్తున్న మార్పులు, పెరుగుతున్న కాలుష్యం కారణంగా పశువులకు అనేక రోగాలు సంభవించే ప్రమాదం ఉందని, గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నామని మహదేవపూర్ పశువైద్యాధికారి రాజబాపు తెలిపారు. మండలంలోని బెగులూరు, బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, ఎలికేశ్వరం గ్రామాల్లో శనివారం ఉదయం గేదెలకు, దుక్కిటెద్దులకు ముందస్తు టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి అంటువ్యాధి అని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే పశువులు మరణించే ప్రమాదం ఉందని అన్నారు. గాలికుంటు వ్యాధి లక్షణాలను తెలుసుకుని వెంటనే చికిత్స చేయించాలని, వ్యాధి సోకిన పశువును మంద నుంచి వేరు చేయాలని, వ్యాధి సోకిన గేదెల పాలను దూడలకు పట్టవద్దని, ఇలా చేస్తే దూడకు కూడా రోగంవస్తుందని అన్నారు. పశువుల నోరు, గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడి, 3 వారాల తర్వాత బొబ్బలు చితికిపోయి పుండుగా మారుతుందని, నోటిలో చిగుళ్లలో కూడా పొక్కులు వస్తాయని, దీంతో పశువులు నీరు, ఆహారం తీసుకోలేవని అన్నారు. గిట్టల్లో పుండ్లు ఏర్పడటం వల్ల దుక్కిటెద్దులు వ్యవసాయ పనులు చేయలేవని అన్నారు. వ్యాధి నిరోదాకానికి రైతులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి సోకిన పశువుల మలమూత్రాలను గడ్డితో పాటు దగ్ధం చేయాలని, వ్యాధి సోకిన పశువు మరణిస్తే లోతుగా గొయ్యితీసి అందులో సున్నం వేసి పూడ్చిపెట్టాలని డాక్టర్ రాజబాపు సూచించారు. బెగులూరు, బ్రాహ్మణపల్లి, బొమ్మాపూర్, ఎలికేశ్వరం గ్రామాల్లో సుమాను 600 పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ హసీనాభాను, సిబ్బంది మల్లేష్, సరళ, స్వప్న, లక్ష్మణ్, రాజబాపు, రమేష్, ఆదిల్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

11న సర్వసభ్య సమావేశం

మల్హర్: మండలంలోని తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 11న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటచైతన్య శనివారం ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ ఇస్నపు రవి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కాటారం: మండలంలోని కొత్తపల్లి స్టేజి వద్ద ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గోలి మల్లేశ్ తన ద్విచక్రవాహనంపై కాటారం వైపు నుంచి భూపాలపల్లి వైపు వెళ్తున్నాడు. అటు వైపు నుంచి మహేశ్ అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై మండల కేంద్రం వైపు వస్తున్నాడు. ఎదురెదురుగా వాహనాలు ఢీ కొనడంతో మల్లేశ్ గాయాలపాలవగా మహేశ్‌కు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా చికిత్స నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని కాటారం ఎస్సై–2 జహీర్‌ఖాన్ సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

ఇటు కంకర లారీ... అటు ఇసుక లారీ

కాళేశ్వరం: శనివారం అన్నారం మూలమలుపు వద్ద పరకాల నుంచి కన్నెపల్లి పంప్‌హౌస్‌కు కంకర తీసుకువస్తున్న లారీ అదుపు తప్పి బోల్తాపడింది. మరో ఇసుక లారీ పలుగుల వైపు నుంచి వస్తూ చెట్టును ఢీకొట్టింది. దీంతో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. రెండు ప్రమాదాలు ఒక్క సారి జరగడంతో పలువురు స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. పోలీసులు, ఆర్టీఏ అధికారులు ఓవర్ స్పీడ్ నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు.



అదుపుతప్పి బోల్తాపడిన కంకర లారీ



చెట్టును ఢీకొన్న ఇసుకలారీ

ఆకట్టుకున్న 'ఆదర్శ' కైట్ ఫెస్ట్..



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



కైట్‌ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు



హరిదాసు వేషధారణలో అలరించిన చిన్నారులు

కాటారం: బోగిమంటలు...ముత్యాల ముగ్గులు...పతంగుల జోరు.. .హరిదాసుల కీర్తనలు.. బసవన్నల ఆటలు...పచ్చని తోరణాలు..విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థల్లో శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులకు, మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు నిర్వహించిన కైట్ ఫెస్ట్(పతంగుల పోటీలు) ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు, మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొని అందమైన రంగవల్లులు వేయడంతో పాటు బోగి మంటల చుట్టూ ఆడిపాడారు. కైట్ ఫెస్ట్‌ను మహాముత్తారం జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డి, ఎంపీటీసీ మార్క రాముగౌడ్ ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్ల శాశ్వత తొలగింపు

చిట్యాల: మహత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న నలుగురు ఫీల్డ్ అసిస్టెంట్లను శాశ్వతంగా విధుల నుంచి తొలగించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి త్రివిక్రమరావు తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం, కూలీలకు బిల్లుల చెల్లింపులో జాప్యం, రికార్డులను సక్రమంగా రాయలేదనే కారణంతో డీఆర్‌డీఓ చంద్రమౌళి మండలంలోని తిర్మాలాపూర్, జడల్‌పేట, చైన్‌పాక, వెంకట్రావుపల్లి(బి) గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు కంచర్ల శ్రీనివాస్, బండారి అర్జున్, దాసారపు అనిల్, చంద్రమౌళిని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. తొలగింపు పత్రాలను ఫీల్డ్ అసిస్టెంట్లకు అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఓడిఎఫ్‌పై ఈ నెల 4 నుంచి 17వరకు నిర్వహించనున్న కళాజాత ప్రదర్శనలను వాయిదా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 17 తరువాత జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కళాజాత ప్రదర్శనలు ఉంటాయన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం–అన్నారం మూల మలుపు అడవి మార్గంలో తెలంగాణ, మహారాష్ట్రల నుంచి వచ్చి పోయే వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. శనివారం కాళేశ్వరం ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసి ధ్రువీకరణ పత్రాలు లేనివారికి జరిమానా విధించారు.

ఇంటర్వ్యూ



పేరు: మల్లిఖార్జున్‌రెడ్డి,
ఎంపీడీఓ, కాటారం
అంశం: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం

కాటారం:

ప్రశ్న: స్వచ్ఛ మిషన్‌లో భాగంగా మండలంలో ఎన్ని మరుగుదొడ్లు మంజూరు అయ్యాయి?

జవాబు: మండలంలోని 18 గ్రామపంచాయితీలకు కలుపుకొని 4398 మరుగుదొడ్లు మంజూరయ్యాయి.

ప్రశ్న: ఇప్పటి వరకు మండలంలో ఐహెచ్‌ఎల్ పురోగతి ఏ విధంగా ఉంది?

జవాబు: ఇప్పటి వరకు 440 పూర్తయ్యాయి, 1180 నిర్మాణాలు ఆయా దశల్లో కొనసాగుతున్నాయి.

ప్రశ్న: నిర్మాణాలకు సంబంధించిన చెల్లింపులు సక్రమంగా అందజేస్తున్నారా..?

జవాబు: నిర్మాణాలకు సంబంధించి రూ.1.15కోట్లు లబ్ధిదారులకు చెల్లించడం జరిగింది.

ప్రశ్న: నిర్మాణాలు ఎప్పటి వరకు పూర్తి చేస్తారు?

జవాబు: ఫిబ్రవరి 25లోపు నిర్మాణాలు పూర్తి చేయాలన్న ప్రణాళికతో ముందుకెళ్తున్నాం.

ప్రశ్న: ఈ విడతలో మరుగుదొడ్లు మంజూరు కాని వారు మళ్లీ ధరఖాస్తు చేసుకోవచ్చా?

జవాబు: జనవరి 15లోపు నేరుగా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రాణాంతకంగా లారీల దుమ్ము

అధికారులు పట్టించుకోవాలంటూ పూస్కుపల్లి గ్రామస్తుల రాస్తారోకో



ఇసుక లారీలు నిలిపి, నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం పరిధిలో ఎనిమిది ఇసుక క్వారీల నుంచి తరలి వస్తున్న లారీల రవాణాతో పూస్కుపల్లి గ్రామంలో దుమ్ము, దూళి లేచి ప్రాణాలు పోతున్నాయని గ్రామస్తులు లారీలు నిలిపి నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం రెండు గంటల పాటు ఇసుక లారీలను గ్రామస్తులు నిలపివేశారు. కనీసం దుమ్ము, దూళి లేవకుండా ట్యాంకర్లతో నీరు చల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక లోడుతో రావడంతో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నా ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని వాపోయారు. కనీసం రాత్రి వేళల్లో గ్రామానికి రావాలంటే భయపడుతున్నట్లు ఆరోపించారు. ఆటోలు కూడా గ్రామానికి రాలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీలు నిలుపడంతో నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో అటుగా మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. సుమారు 50మందికి పైగా రైతులు, గ్రామస్తులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ

మహదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎసీ రాజమహేంద్రనాయక్ శనివారం మహదేవపూర్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేశారు. మహదేవపూర్ మండలంలో రాష్ట్రప్రభుత్వం నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలు, కన్నెపల్లి, అన్నారం పంప్‌హౌజ్ పనులతో పాటు కన్నెపల్లి నుంచి అన్నారం వరకు నిర్మిస్తున్న గ్రావిటీ కెనాల్ పనుల రక్షణ గురించి స్థానిక అధికారులతో చర్చించినట్లు సమాచారం. మహదేవపూర్ సరిహద్దుల్లోని ఛత్తీస్‌ఘఢ్‌లోని బీజాపూర్ జిల్లా గంగులేరు పోలీసు స్టేషన్ పరిధిలోని కవడగామ్ సమీప అడవుల్లో సీపీఐ మావోయిస్టు పార్టీ నక్సల్స్‌కు పోలీసులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు నక్సల్స్ మృతి చెందారు. సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్ జరిగిన అనంతరం పారిపోయిన నక్సల్స్ గోదావరి దాటి వచ్చి మహదేవపూర్ అడవుల్లో తలదాచుకునే అవకాశాలుండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మావోయిస్టులు ప్రాజెక్టు పనులకు అంతరాయం కలిగించే ప్రమాదం ఉన్నట్లు నిఘా వర్గాల హెచ్చరికలతో బ్యారేజీల వద్ద మరింత భద్రత ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం. పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్‌రావు, సీఐ రమేష్, ఎస్సైలు ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, నరేష్‌కుమార్‌తో శాంతి భద్రతలపై సమీక్షించినట్లు సమాచారం.

కళాకారుడికి కన్నీటి వీడ్కోలు

చిట్యాల: మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న ఉమ్మడి జిల్లాల కళాకారుల సంఘం నాయకుడు, టీఆర్‌ఎస్ మండల నాయకుడు వీణవంక మహేంద్రాచారి(చిరుచారి) అంత్యక్రియలు శనివారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. గత ఇరువై ఐదేళ్లుగా వెరైటీ ఆర్ట్ క్రియేషన్స్, చిరంజీవి సేవ ట్రస్ట్, క్లాస్‌మేట్స్‌తో కలిసి హెల్పింగ్ నేచర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించాడని జిల్లా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కొక్కుల సదానందం, స్వామి, భద్రయ్య , చేరి రవీందర్, రాయకోంరు, గుర్రం తిరుపతి, శ్రీనివాస్, అల్లం రవిందర్, రంగాచారి, పెరుమాండ్ల సమ్మయ్య, శివకుమార్, స్నేహితులు ముత్యాల మొగిలి, శీలపాక రాజేందర్, రమేష్, రవి, రాయమల్లు, రాయకోంరయ్య, చిట్యాల, వెంకట్రావుపల్లి(సి) ప్రజలు పాల్గొన్నారు.

మృతుడి కుమార్తెకు ఆర్థిక సాయం



రమ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ నాయకులు

కాటారం: మహదేవపూర్ మండలం సూరారంలో ఇటీవల మృతి చెందిన తంగళ్లపల్లి శ్రీనుచారి కుటుంబాన్ని శనివారం కాటారం విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుమార్తెకు ఖర్చుల నిమిత్తం రూ.5016లు ఆర్థిక సహాయం అందజేసినట్లు సంఘం అధ్యక్షుడు వంగల దేవేంద్రాచారి తెలిపారు. ప్రభుత్వం శ్రీనుచారి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జంబోజు సంతోష్‌చారి, కోశాధికారి పూసాల శ్రీనివాసాచారి, నూతి శంకరయ్య, కొండపర్తి శ్రావణ్‌కుమార్ చారి, అయిలపురం రాజుచారి, కోటేశ్వరాచారి పాల్గొన్నారు.

రమ్యకు అండగా నిలుస్తాం

మహదేవపూర్: మహదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన తంగళ్లపల్లి రమ్యను ఆదుకుంటామని, శాసన సభాపతి మధుసూదనాచారితో సంప్రదించి రమ్యకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయిస్తామని కాటారం స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు సట్ట సత్యనారాయణ తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయినా.. మనోధైర్యంతో డిగ్రీ చదువుతున్న రమ్యకు అండగా నిలుస్తామని తెలిపారు. శనివారం సూరారంలో రమ్యను కలిసి తాత్కాలిక సాయంగా రూ.6 వేలు అందజేశారు. ఆయన వెంట సంఘ నాయకులు ఏలేశ్వరం సమ్మయ్య, రంగు వెంకటాచారి, లక్ష్మీనారాయణ, కోటేశ్వరాచారి, రమేష్, వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

టీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పల్లె విజేందర్‌రెడ్డి

మహాముత్తారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పల్లె విజేందర్‌రెడ్డిని తెలంగాణా టీచర్స్ యూనియన్ (టీటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని విజేందర్‌రెడ్డికి అందజేశారు.



గుంతను పూడ్చరూ..



ములుగు రూరల్: ములుగు మండలకేంద్రంలోని వ్యవసాయ గోదాం పక్కన రోడ్డుపై ఏర్పాటు చేసిన కల్వర్టుపై గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో రాత్రి పూట ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టుపై ఏర్పడిన గుంతను పూడ్చివేయాలి.

–పంపినవారు: ఒజ్జల కళ్యాణ్, ములుగు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705074445

కలుషిత నీరే దిక్కు

- మంగపేటలో తాగునీటి పైపులైన్లకు లీకేజీలు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



లీకేజీ నీరు

మంగపేట: మండలకేంద్రంలో తాగునీటి పైపులైన్ లీకేజీలతో కలుషిత నీరు సరఫరా అవుతున్నా.. పట్టించుకునే వారే లేరా? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీఓ కార్యాలయం పక్కన, పీఏసీఎస్ ప్రాంగణం, వైఎస్సార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్‌కు లీకేజీలు ఏర్పడటంతో గత రెండు నెలల నుంచి గ్రామంలో కలుషితన నీరు సరఫరా జరుగుతోంది. లీకేజీలు ఏర్పడిన ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచి బురద నీటి గుంతలుగా ఏర్పడ్డాయి. వాటిలో గేదెలు, పందులు స్వైరవిహారం చేసున్నాయి. తాగునీటి సరఫరా వదిలిన సమయంలో నీరు బయటకు వస్తూ సరఫరా నిలిపిన అనంతరం మురుగు నీరు తాగునీటి పైపులైన్‌లోకి వెలుతోంది. దీంతో తాగు నీరు దుర్వాసన వస్తున్నాయని, అదే నీటిని తాగడంతో అంతుచిక్కని వ్యాధులు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయం పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ఇలాంటి దుస్థితి నెలకొందంటే మండలంలోని మిగిలిన పంచాయతీల్లో తాగునీటి పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులైన పట్టించుకుని గ్రామంలో తాగునీటి లీకేజీలకు మరమ్మతులు చేపట్టి తాగునీరు కలుషితం కాకుండా చూడాలని మండల వాసులు వాపోతున్నారు.

అస్తవ్యస్తంగా పంచాయతీ పాలన..



గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి అధికారులు ఉన్నా.. పాలన అస్తవ్యస్తంగా ఉంది. వీధుల్లో జనావాసాల నుంచి వెలువడే మురుగునీరు రోడ్లపై పారుతోంది. అక్రమ సంపాదనకు అలవాటు పడిన అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు. **–పూజారి రాజు, ముత్యాలమ్మవీధి**

సమస్యలను పట్టించుకోవడం లేదు..



జీపీలో ఉన్న సమస్యలను పట్టించుకోకుండా పంచాయతీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మంగపేట పంచాయతీ అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించిన లక్షల రూపాయల నిధులు ఖర్చు చేస్తున్నారు. కానీ అభివృద్ధి మాత్రం ఎక్కడా.. కనిపించడం లేదు. **–కోడెల నరేష్, జ్వాలా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు**

న్యూస్‌బాక్స్

నష్ట పరిహారం అందించాలి

ఏటూరునాగారం: తుపాకులగూడెం బ్యారేజ్ నిర్మాణం వలన భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిసె బాలకృష్ణ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యారేజీ భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించాలని, భూ నిర్వాసితులకు డబ్బులను చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. పూర్తి స్థాయిలో భూ నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించలేదని వాపోయారు. ప్రభుత్వం చొరవ చూపి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలని లేకపోతే బ్యారేజ్ నిర్మాణ పనులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పులిసె కాంతారావు, ఆలం నాగరావు, ఆలం హన్మంతరావు, మధుకర్, కార్తీక్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారులకు చేయూత



క్రీడాకారులకు కిట్లను అందిస్తున్న సబ్ కలెక్టర్

ములుగు/వెంకటాపురం(ఎం): వెంకటాపురం మండలంలోని బాక్సింగ్ క్రీడాకారులకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమ్‌మహ్మద్ చేయూతనందించారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం సబ్ కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా బాక్సింగ్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో బాక్సింగ్ శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రశంసించారు. విద్యార్థులకు బాక్సింగ్ మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వం కలుగుతుందన్నారు. సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్, సీనియర్ బాక్సర్లు అనిల చంటి, సామ్యూల్, సురేష్, కిరణ్, జాన్, అశోక్, వివేక్, బన్ని రజిత, శేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని విమర్శించే స్థాయి కాంగ్రెస్‌కు లేదు

వెంకటాపురం(కె): ఖమ్మం ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణను విమర్శించే స్థాయి వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వేల్పూరి లక్ష్మీనారాయణ అన్నారు. శనివా రం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వెంకటాపురం, వాజేడు మండలాలు టీఆర్ఎస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి చెందాయన్నారు. మండలంలో ఒక్క సర్పం చ్ స్థానాన్ని కూడా గెలిపించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఎంపీపీ ఎట్టి ఝాన్సీలక్ష్మీబాయి, సర్పంచ్ జెజ్జరి నారాయణమ్మ, రాంబాబు, నెహ్రూ ఉన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఏటూరునాగారం: మండలంలోని పప్కాపురం పాఠశాలను తహసీల్దార్ నరేందర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల హాజరు పట్టికతో పాటు మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. దీంతోపాటు మరుగుదొడ్లు, వంటగదిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం, అందించాలని ఆయన సూచించారు. తహసీల్దార్ వెంట వీఆర్ఓ నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బత్తుల రవి, కుర్సం నీలమ్మ, మడకం సమ్మక్క తదితరులు ఉన్నారు.

మృతుడు గణపురం వాసి

ఏటూరునాగారం: శుక్రవారం 163వ జాతీయ రహదారి అయ్యప్పస్వామి ఆలయం సమీపంలో మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి ములుగు గణపురం బాస్వారావుపల్లి గ్రామ వాసి దాసరి ప్రవీణ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ కథనం ప్రకారం ప్రవీణ్‌కుమార్ గతంలో చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడే వాడని, ఈ నెల 2న కూడా దొంగతనానికి పాల్పడ్డడని, పోలీసులకు ఎక్కడ దొరికిపోతానని మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు.

సమాచారం

ములుగు: మండలకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ఓపీ వైద్య సేవలు ఉంటాయి. ఎమర్జెన్సీ ప్రసూతి సేవలు 24 గంటల సదుపాయం ఉంటుంది. ఓపీలో నలుగురు స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం

ములుగు లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శనివారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు ఆదివారం ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట, గణపురం, మండలాల్లోని పలు గ్రామాలకు సరఫరా ఉంటుంది. బుకింగ్ చేసుకునేందుకు 9666602345ను సంప్రదించాలి.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





2 కంట్రీస్
తిరుమల (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30

ఎంసీఏ
మెహర్‌మహల్ (పస్రా)
11.30, 2.30, 6.30, 9.30

హలో
శ్రీ వెంకటేశ్వర(ఏటూరునాగారం)

న్యూస్ బాక్స్

చల్వాయి గ్రామాభివృద్ధికి నిధులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

గోవిందరావుపేట: చల్వాయి గ్రామ అభివృద్ధికి కావాల్సిన నిధులను అందిస్తానని గిరిజన సంక్షేమ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి అజ్మీరా చందూలాల్ హామీ ఇచ్చారని గ్రామ టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు దర్శనాల సంజీవ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి గౌరారం డొంకకు సైడ్ డ్రెయినేజీ, పెద్దమ్మ గుడి, లక్ష్మీదేవర గుడికి రూ.5 లక్షలు, వడ్ర సంఘం కమ్యూనిటీ హాలుకు రూ. 5 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు బొనగాని సారయ్యగౌడ్, చుక్క గట్టయ్య, దున్నపోతుల నాగరాజు, కొమ్మ రాజు ఎల్లయ్యతో పాటు పలువురు ఉన్నారు.

'ఆరోపణలు అవాస్తవం'

మంగపేట: జ్యోతి మండల సమాఖ్యలో రూ.3 లక్షల సీఐఎఫ్ రికవరీ నిధుల్లో అవినీతి జరిగిందని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు రవరాజు చేసిన ఆరోపణలు అవాస్తవమని అకౌంటెంట్ ప్రభాకర్, అటెంబర్ రాంబాబులు తెలిపారు. శనివారం వారు 'సాక్షి'తో మాట్లాడారు. మండల సమాఖ్యలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాని కార్యాలయంలో లావాదేవీల పుస్తకాలు రాయడం, వాటిని ఆడిట్ చేయించడమే తన బాధ్యత అని ప్రభాకర్ తెలిపారు. నీళ్లు పెట్టడం, ఏవైనా రికార్డులను జిరాక్స్ తీయించుకురావడం, అవసరమైతే టీలు తీసుకురావడమే తన డ్యూటీ అని అటెండర్ రాంబాబు చెప్పారు. కావాలనే నిధులు దుర్వినియోగం అయినట్లు, అందులో తమ సంబంధం ఉందని రవరాజు ఆరోపించడం అవాస్తవమన్నారు. ఇలాంటి ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

అనాథల పుట్టిన రోజు

ములుగు: మండలంలోని లిటిల్‌ఫ్లవర్స్ హైస్కూల్‌లోని అనాథ పిల్లల ఉమ్మడి పుట్టిన రోజు వేడుకలను వర్ణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ తస్లీమ్‌మహ్మద్, ములుగు సీఐ సాయిరమణ, మహర్షి విద్యాసంస్థల కరస్పాండెంట్ పిచ్చి రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్, కోటి, ఫాదర్ విన్సెంట్, పాఠశాల యాజమాన్యం, సంస్థ డైరెక్టర్, కోఆర్డినేటర్ పాల్గొన్నారు.



విద్యార్థులతో కేక్ కట్ చేస్తున్న సబ్ రిజిస్ట్రార్, సీఐ

క్యాలెండర్ల ఆవిష్కరణ



మంగపేట: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



వెంకటాపురం (కె)లో...

మంగపేట: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో పీఆర్‌టీయూ మండల క్యాలెండర్, డైరీని తహసీల్దార్ అంటి నాగరాజు, మండల ఇన్‌చార్జి ఎంఈఓ రాజేష్‌కుమార్‌తో కలిసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మినారాయణ, బద్రయ్య, సంఘ నాయకులు సుధాకర్, నర్సింహులు, కృష్ణమూర్తి, నాగేందర్, సాంబశివరావు, బాల కోటయ్య, వెంకట్, అనసూర్య, సుజాత, సాంబయ్య, నర్సింఘరావు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండలంకేంద్రంలోని స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను శనివారం మండల విద్యాశాఖ అధికారి వీరభద్రరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. ఉపాధ్యాయులు జి. శ్యామల, టి. నాగేశ్వరావు, కేఎల్ఎన్ ఆచార్యులు ఉన్నారు.

సంఘం బలోపేతానికి కృషి

వెంకటాపురం(ఎం): సంఘం బలోపేతం కోసం రెడ్డి సంఘం సభ్యులు కృషి చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు చింతిరెడ్డి రమణారెడ్డి, మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. హక్కుల సాధన కోసం సభ్యులంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అనంతరం రెడ్డి సంఘం–2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాయకులు కొంపెల్లి రాజిరెడ్డి, దామసాని రాంచంద్రారెడ్డి, కాంతాల రాజిరెడ్డి, కాసం సంపత్‌రెడ్డి, కొండం తిరుపతిరెడ్డి, కొంపెల్లి రమణారెడ్డి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

గోవిందరావుపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా శనివారం మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ఇరుగు పైడి మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ చేయాలని శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తుంటే పోలీసులు అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ఇప్పటికైనా స్పందించి వర్గీకరణ కోసం కృషి చేయాలన్నారు. కాగా రాస్తారోకో విషయం తెలుసుకున్న పస్రా ఎస్సై మహేందర్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనను విరమింపజేశారు. నాయకులు శ్యాంబాబు, వెంకన్న, నాని, కర్ణాకర్, రాజమ్మ, అలీసా, సుధాకర్, పద్మ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తుడుందెబ్బ మండల కమిటీ

వెంకటాపురం(కె): వెంకటాపురం మండల తుడుందెబ్బ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సోర్లం కేశవరావు, కార్యదర్శిగా పాయం వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా పర్సిక సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా పోర్లం పుల్లయ్య, విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా గట్టుపల్లి అశోక్, కార్యదర్శిగా కుర్సంప రాంబాబులను ఎన్నుకున్నారు.

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏసీఎంఓ

ములుగు రూరల్: మండలంలోని జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలను అకాడమిక్ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి(ఏసీఎంఓ) సారయ్యదొర శనివారం తనిఖీ చేశారు. ఈ మేరకు పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పులిగుండం, చింతకుంట గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలను ముఖాముఖి బందం తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సమ్మయ్య, బాలు, సారంగపాణి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

ములుగురూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ములుగు సివిల్ కోర్టు జడ్జి కుమారస్వామి సూచించారు. మండలంలోని అబ్బాపురంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించగా మొబైల్ కోర్టు జడ్జి వెంకటేశ్‌తో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టు కేసుల్లో తిరుగుతున్న వారు రాజీపడడం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. మహిళలు గృహహింస చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ తప్పెట్ల మొగిలి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలుగు చంద్రయ్య, మేకల మహేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



మాట్లాడుతున్న ఎంఈఓ అయిలయ్య

వెంకటాపురం(ఎం): విద్యార్థులు ఆత్మస్థైర్యంతో, స్పష్టమైన లక్ష్యంతో చదువుతూ ముందుకు వెళ్లాలని వెంకటాపురం ఎంఈఓ చాగర్ల అయిలయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని జవహర్‌నగర్ కస్తూర్బా పాఠశాలలో వేకువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు మోటివేషన్ క్లాసులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదువుతూ పరీక్షలలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. వేకువ ఫౌండేషన్ సభ్యులు కందాల రామయ్య, గంగరాజు, చంద్రశేఖర్‌లు విద్యార్థులకు చదువు పట్ల పలు మెళకువలు చెప్పారు. కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ తడుక సుమలత, లలిత, రజిత, శారద, కవిత, చందన తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ

ఎం. దేవదాసు, హెచ్‌ఎం, బ్రాహ్మణపల్లి

అంశం: గిరిజన ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలు



మంగపేట:

ప్రశ్న: హాస్టల్‌లో విద్యార్థులు ఎంత మంది ఉన్నారు?

జవాబు: 100 మంది విద్యార్థులు ఆశ్రమ పాఠశాలలో ఉంటున్నారు.

ప్రశ్న: విద్యార్థులకు దుప్పట్లు అందించారా?

జవాబు: గిరిజన సంక్షేమ శాఖ ద్వారా విద్యార్థులందరికీ రగ్గులు, దుప్పట్లు పంపణీ చేశాం.

ప్రశ్న: ట్రంకు పెట్టెలు సరిపడ సరఫరా అయ్యాయా?

జవాబు: అందరికి ట్రంకు పెట్టెలు, బెడ్ బాక్స్‌ల సౌకర్యం ఉంది.

ప్రశ్న: విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయిస్తున్నారా?

జవాబు: ప్రతి మంగళవారం వైద్య పరీక్షలు చేయిస్తున్నాం.

ప్రశ్న: కాస్మొటిక్స్ సరఫరా సక్రమంగా జరుగుతుందా?

జవాబు: ప్రతి 3 నెలలకు ఒకసారి జీసీసీ ద్వార సరఫరా జరుగుతోంది.



మనసున్న మారాజులు

పుట్టిన ఊరికి సేవ చేస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

- పాఠశాలల అభివృద్ధి, సీసీ రోడ్లు, వాటర్‌ప్లాంట్ల నిర్మాణానికి సాయం
- ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమవంతు సహకారం
- విదేశాల్లో స్థిరపడినా.. సొంత ఊళ్ల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రవాస భారతీయులు

నేటి సమాజంలో చాలామంది తాను, తన కుటుంబం బాగుంటే చాలు అని భావిస్తుంటారు. ఏదైనా చేస్తే అది తమకే పరిమితం కావాలని ఆలోచిస్తుంటారు. అయితే తమ అభివృద్ధితోపాటు మరో నలుగురికి సాయం చేస్తూ పలువురు ప్రవాస భారతీయులు ముందుకు సాగుతున్నారు. పుట్టిన ఊరి అభివృద్ధికి, సమాజంలో నిరాదరణకు గురవుతున్న వారికి ఆపన్నహస్తం అందిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు మమతానురాగాలను పంచుతున్నారు. 'ఎన్‌ఆర్‌ఐ' డేను పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలువురు ప్రవాస భారతీయుల సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం.



రెండెకరాల భూమి పత్రాలను మంత్రి శ్రీహరికి అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి దంపతులు (ఫైల్)

ప్రజా సేవే లక్ష్యంగా..

తొర్రూరు(పాలకుర్తి): మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన ఓ ఎన్‌ఆర్‌ఐ దంపతులు తన పుట్టిన గడ్డను, చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా రుణాన్ని తీర్చుకుంటున్నారు. గ్రామానికి చెందిన అనుమాండ్ల రాజేందర్‌రెడ్డి ప్రాథమిక, ఉన్నత విద్యను స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే అభ్యసించి ఉన్నతస్థాయికి ఎదిగి అమెరికాకు వెళ్లి ఎన్‌ఆర్‌ఐగా అక్కడే స్థిరపడ్డారు. రాజేందర్‌రెడ్డి డాక్టర్‌గా పని చేస్తూ, ఝాన్సీరెడ్డి అమెరికా తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఖర్చు చేస్తూ చెర్లపాలెం, గోపాలగిరి, తొర్రూరు గ్రామాల అభివృద్ధితోపాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు.

సేవలు ఇలా..

చర్లపాలెం ప్రాథమిక పాఠశాలలో 3 తరగతి గదుల నిర్మాణానికి రూ.4.50 లక్షలు, ఉన్నత పాఠశాలలో 2 తరగతి గదులకు రూ. 5 లక్షలు, బోరు మోటార్‌కు రూ. 50వేలు, ల్యాబ్, ఫర్నిచర్‌కు రూ. 50వేలు, డిజీ క్లాస్‌లకు 2 ప్రొజెక్టర్లకు రూ. 80వేలు, స్టేజీ నిర్మాణానికి రూ. 1.50 లక్షలు అందజేశారు. గోపాలగిరిలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, తొర్రూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రూ.15 వేల విలువ చేసే టీవీల బహూకరణ, డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి రూ.19 లక్షల విలువ చేసే రెండు ఎకరాల భూమి, పంచాయతీ భవన నిర్మాణానికి రూ. 5.50 లక్షలు స్థలాన్ని కొనుగోలు చేసి గ్రామస్తులకు అందించారు.

ఆకవరం ట్రస్టుతో అభివృద్ధి



వాటర్‌ప్లాంట్ కోసం భవన నిర్మాణం

దేవరుప్పుల(పాలకుర్తి): సేవాదృక్పథంతో పుట్టిన ఊరిలో అభివృద్ధి పనులు చేస్తున్నారు ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ నర్సింహారెడ్డి. 1974 లో అమెరికాకు వెళ్లి ఐడోహా రాష్ట్రంలో రెమటాలజీ(కీళ్ల నిపుణులు)గా స్థిరపడ్డారు. పెద్ద మడూరులో తన తల్లిదండ్రులు ఆకవరం వెంకటమ్మ, కోదండరామ్ పేర స్మారక ట్రస్టు నెలకొల్పారు. పాఠశాలలో ల్యాబ్ పరికరాలు, రూ. లక్ష కేటాయించి కళావేదిక నిర్మించారు.వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 2 లక్షలు అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు.

విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..



ఏ రంగంలో రాణించాలన్నా విద్యే కీలకం. ఇందుకు నా జీవితాంతం స్వగ్రామంలో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాను. విద్యార్థులు మాలాంటివారి ప్రోత్సాహాన్ని వినియోగించుకోవాలి **డాక్టర్ నర్సింహారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ**

చదువులమ్మ సేవలో...

- సర్కారు బడికి అండగా నిలిచిన చొల్లేటి
- దశాబ్ద కాలంగా సేవా కార్యక్రమాలు
- ఉత్తమ విద్యార్థులకు నగదు పారితోషికం



రాజనరేందర్‌రెడ్డి దంపతులు

జనగామ: జనగామ జిల్లా కేంద్రానికి చెందిన చొల్లేటి రాజిరెడ్డి, యశోద చిన్న కుమారుడు డాక్టర్ చొల్లేటి రాజనరేందర్‌రెడ్డి గుండె వైద్య నిపుణుడు. వైద్య రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని పదిల పరుచుకున్న ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో స్థిరపడ్డారు. అక్కడ కూడా ఉచిత వైద్య సేవలను అందిస్తూ తనలోని మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఏరియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 12 వరకు విద్యనభ్యసించారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో మెడిసిన్ పూర్తి చేసిన అనంతరం వైద్య రంగంలో మరింత రాణించాలనే దృక్పథంతో అమెరికాకు వెళ్లాడు.

తల్లి పేరుతో ట్రస్టు...

2009లో తల్లి యశోద రెడ్డి మృతి చెందడంతో ఆమె పేరిట ట్రస్ట్‌ను నెలకొల్పి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఆలోచనతో విద్య నేర్చుకున్న బడికి అండగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు జ్ఞాపికలను అందిస్తున్నారు. మొదటి మూడు విభాగాల్లో తెలుగు మీడియం విద్యార్థులకు రూ.15 వేలు, ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు రూ.10 వేలు అందిస్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఒక్కో విద్యార్థికి రూ.2 వేల ఖర్చు చేసి 300 మందికి గుండె పరీక్షలను చేయించారు. 2006లో కార్బియో ఫల్మనరీ రీసెర్చ్ (సీపీఆర్) టెస్ట్‌లు, 2014లో ఎస్‌ఎంఆర్ గార్డెన్‌లో అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులచే మెగా వైద్య శిబిరం ద్వారా మెరుగైన పరీక్షలు చేయించారు. ప్రణయ్ అనే పేద విద్యార్థికి ఉన్నత చదువుల కయ్యే ఖర్చును ఆరేళ్లుగా అందిస్తూ చదువు విలువను చాటుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యను అందించాలనే ఆశయంతో పాఠశాలకు డిజిటల్ ప్రొజెక్టర్, ల్యాప్‌టాప్ అందించారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో పేద రోగులకు ఊపిరి పోసేందుకు 'ఆగిన గుండె'ను పని చేసే విధంగా రూ.1.20 లక్షల విలువ చేసే యంత్ర పరికరాన్ని అందించేందుకు ఆలోచన ఉందంటున్నారు.

బడి రుణం తీర్చుకుంటున్నా..

చదువు నేర్పిన బడి రుణం తీర్చుకుంటున్నా. తన జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ప్రభుత్వ పాఠశాల ఎంతగానో ఉపయోగ పడింది. నాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు ఎన్ని జన్మలైనా రుణం తీర్చు కోలేం. సర్కారు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అండగా ఉండాలనే నిర్ణయంతో తన సహచరినితో పాటు స్నేహితులు స్వాగతించారు. నగదు ప్రోత్సాహంతో విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి.. చదువులో రాణిస్తారు.

- చొల్లేటి రాజనరేందర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఐ, జనగామ

మాతృభూమిపై మమకారం..

- విదేశాల్లో స్థిరపడినా జన్మనిచ్చిన దేశంలో సేవలు
- ప్రభుత్వ స్కూళ్లకు ప్రొజెక్టర్లు, పుస్తకాల పంపిణీ
- పేదలకు చేనేత యంత్రాలు, కుట్టుమిషన్లు..



లింగాలఘనపూర్‌లో చేనేత మిషన్లను ప్రారంభిస్తున్న దృశ్యం (ఫైల్)

నర్సంపేట: ఉద్యోగ రీత్యా విదేశాల్లో స్థిరపడినప్పటికీ మాతృభూమిపై ఉన్న మమకారం ఆయనను సామాజిక సేవలవైపునకు వెళ్లేలా చేసింది. దేశంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులు, ప్రజలకు చేయూతనివ్వాలనే సంకల్పంతో ఓ స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఉన్నత ఆశయంతో ముందుకు సాగుతున్నారు ఓ ఎన్‌ఆర్‌ఐ ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక పరికరాలు, పాఠ్యపుస్తకాలు, బల్లలు, దుస్తులు పంపిణీ చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యఅందించేందుకు కృషి చేస్తున్నారు. జన్మనిచ్చిన మాతృభూమి రుణం తీర్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎరవెల్లి శ్రీధర్. ఆయనకు జిల్లా వాసులు మద్దతుగా నిలిచి సేవలను విస్తృతం చేస్తున్నారు.

యూఎస్ఏలోని ఆల్బనీ రాష్ట్రంలో శ్రీధర్ స్థిరపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆరేళ్లుగా వివిధ రకాలుగా సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులు, మహిళలు అభివృద్ధిలో భాగస్వాములవుతూ తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్నారు శ్రీధర్.

ఆల్బనీ సంస్థ పేరుతో సేవలు

ఆరేళ్ల క్రితం ఆల్బనీ తెలంగాణ కమ్యూనిటీ అనే సంస్థను ఏర్పాటు చేసి ఉమ్మడి జిల్లాలోని తన పరిచయస్తులు, స్నేహితుల ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కమ్యూనిటీలో తనతోపాటు మరో తొమ్మిది మంది సభ్యులను చేర్చుకుని తన సొంత జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. నిరుపేద విద్యార్థులు, ఆర్థికంగా వెనకబడిన మహిళలకు అండగా నిలుస్తున్నారు.

రాష్ట్రంలో 74 ప్రాజెక్టర్ల పంపిణీ..

ఆల్బనీ సంస్థను ఏర్పాటు చేసిన శ్రీధర్ నర్సంపేటకు చెందిన వీరమల్ల మాధవరెడ్డిని రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో 74 ప్రొజెక్టర్ల పంపిణీ చేశారు. అలాగే 84 స్కూళ్లలో దుస్తులు, పుస్తకాలు, టై, బెల్ట్‌లను బహూకరించారు. 24 మంది మహిళలకు కుట్టుమిషన్లు, లింగాలఘన్‌పూర్‌లో ఎనిమిది మందికి చేనేత వస్త్రాలను తయారు చేసే యంత్రాలను సైతం అందజేశారు.

కొంత మందికైనా సేవ చేయాలని..



పేద విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఆకాంక్ష నాకు మొదటి నుంచి ఉంది. ఒక్కరే అందరికీ సేవలందించడం కష్టం. అందుకే ఏసీటీ సంస్థను ఏర్పాటు చేసి మిత్రుల సహకారంతో ముందుకు సాగుతున్నాం. అన్ని దేశాల కంటే భారత దేశంలోనే బలమైన యువత ఉన్నందున రానున్న రోజుల్లో ప్రపంచలోనే మన దేశం అగ్రగామిగా నిలుస్తుంది.

- ఎరవెల్లి శ్రీధర్ ఎన్‌ఆర్‌ఐ

సర్కారు స్కూళ్ల బలోపేతమే లక్ష్యం



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

దుగ్గొండి(నర్సంపేట): రైతు కుటుంబంలో జన్మించిన అతను సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశాడు. లండన్‌లో ఎంఎస్ పూర్తి చేసి అక్కడే ఉద్యోగం చేసి 5 ఏళ్ల తర్వాత స్వదేశానికి చేరాడు. పుట్టిన ఊరితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శానబోయిన రాజుకుమార్.

కార్పొరేట్ స్థాయికి ఎదగాలి



ప్రభుత్వ పాఠశాలలు కొంత పురోగతి సాధించినా ఇంకా మెరుగైన విద్య అందడానికి నావంతు కృషి చేస్తున్నాను. వివిధ దేశాలలో ఉన్న నామిత్రుల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నాను.. **రాజుకుమార్**



అవుతాపురం పాఠశాలకు ప్రాజెక్టర్ బహూకరిస్తున్న ఎన్‌ఆర్‌ఐ దంపతులు గాదె గోపాల్‌రెడ్డి, అరుణాదేవి (ఫైల్)

అవుతాపురం బడికి గోపాల్‌రెడ్డి ఊతం

పెద్దవంగర(పాలకుర్తి): ఆ బడిలో దిద్దిన అక్షర పునాదులతోనే అమెరికాలో పేరు గాంచిన వైద్యుడిగా స్థిరపడ్డాడు గాదె గోపాల్‌రెడ్డి. జనగామ జిల్లాలోని కొడకండ్ల మండలం రేగులకు చెందిన రైతు దంపతులు వెంకటబుచ్చిరెడ్డి, కమలాదేవి కొడుకు గోపాల్‌రెడ్డి. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం అవుతాపురం ప్రాథమిక పాఠశాలలో అసౌకర్యాల మధ్య విద్యాభ్యాసం చేశారు. కష్టపడి చదివి అమెరికాలో వైద్యుడిగా స్థిరపడ్డారు. ఈ క్రమంలో చదివిన పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్నారు. తండ్రి పేర పాఠశాల కోసం 2 ఎకరాలు అందించారు. రూ.7లక్షల వ్యయంతో ఆరు గదులు నిర్మించి రూ.3లక్షలతో రక్షిత మంచి నీటి ప్లాంటు ఏర్పాటు చేశారు. డయాస్, ప్రొజెక్టర్, క్రీడా పరికరాలు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలకు రూ.3లక్షలు అందించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.10వేలు, రూ.5వేల చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. సోలార్ విద్యుత్, సరిపడా బెంచీలు, మరుగుదొడ్లు, విశాలమైన ఆటస్థలం ఉన్నాయి. కార్పొరేట్‌కు దీటుగా పాఠశాల రూపురేఖలే మారిపోయాయి.

ఎర్రంరెడ్డి ట్రస్టు సేవలు భేష్

మహబూబాబాద్: విదేశాల్లో స్థిరపడినా కన్న ఊరుపై మమకారం పోకుండా సేవాగుణంతో ట్రస్టు స్థాపించి సేవలందిస్తున్నారు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి. మానుకోట మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, సుగుణాదేవి దంపతుల కుమారుడు తిరుపతిరెడ్డి. 2006లో అమెరికాలోని కెంటకి రాష్ట్రానికి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. శాస్త్రవేత్తగా పరిశోధనలు చేశారు. అక్కడే వ్యాపారం కూడా చేశారు. పెట్రోల్ బంక్‌లు ఏర్పాటు చేశారు. వరంగల్‌లో పలుచోట్ల విద్యా సంస్థలు నెలకొల్పి పేద విద్యార్థులకు ఫీజులో రాయితీనందిస్తున్నారు. కేసముద్రం మండలంలోని వేంకటేశ్వర దేవాలయానికి రూ. 2 లక్షలు, పర్వతగిరి గ్రామంలో తాగునీటి సౌకర్యానికి రూ. లక్ష, వైద్యశిబిరం నిర్వహణకు రూ.లక్ష కేటాయించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రంరెడ్డి సేవా ట్రస్టు ఏర్పాటు చేశారు.



సేవా కార్యక్రమాల్లో ఎన్‌ఆర్‌ఐ తిరుపతిరెడ్డి

ఉర్సు హైస్కూల్‌కు చేయూత..



ఎన్‌ఆర్‌ఐ తోట రవీందర్

కరీమాబాద్: జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి(జీ) గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ తోట రవీందర్ అమెరికాలోని న్యూజెర్సీలో సాఫ్ట్‌వేర్ కంపెనీ నడుపుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి (శివరాత్రి పర్వదినం కోసం)వరంగల్‌కు వస్తారు. విద్య, వైద్యం, దేవాలయాల అభివృద్ధికి రూ. కోట్లు వెచ్చించి తన సేవాగుణాన్ని చాటుతున్నారు. తూర్పు నియోజకవర్గం ఉర్సులోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత ఏయిడెడ్ ఉన్నత పాఠశాలకు రవీందర్ గతంలో 1.50 లక్షల విలువ గల కంప్యూటర్లను అందించారు. అలాగే ప్రతి ఏటా రూ.30 వేల విలువగల నోట్ బుక్స్ కూడా అందిస్తున్నారు. విద్యార్థులందరికీ యూనిఫామ్‌లు ఇస్తూ పేద విద్యార్థుల అభ్యున్నతి పాటు పడుతున్నారు.

తాగునీటి సౌకర్యానికి తోడ్పాటు



ఎన్‌ఆర్‌ఐ నిర్మించిన తాగునీటి పథకం బోరు మోటారు

గార్ల(డోర్నకల్): గార్ల మండలం రాంపురం గ్రామానికి చెందిన మైనంపాటి మురళీధర్‌రెడ్డి మర్రిగూడెంలోని వేట వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో రూ.2 లక్షల వ్యయంతో బోరుబావి, మో టారు, వాటర్‌ట్యాంకు నిర్మించి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. దీంతో దేవాలయంకు వచ్చే భక్తులకు తాగునీటి సమస్య తీరినట్లయింది. మురళీధర్ రెడ్డి గత 30 ఏళ్ల క్రితం అమెరికా వెళ్లి వ్యాపారం చేసుకుంటూ అక్కడే స్థిరపడ్డాడు. తాను చదువుకున్న గార్ల హైస్కూల్లో ప్రతీ ఏటా 10 వ తరగతిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10,000, గార్ల బాలికోన్నత పాఠశాలలో 10 వ తరగతిలో ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి రూ.5,000 నగదు అందజేస్తున్నారు.

పేద విద్యార్థులకు బాసటగా..



ఇనుగుర్తి పాఠశాలలో బాలికల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లు

కేసముద్రం(మహబూబాబాద్): తాను చదువుకున్న పాఠశాలలోని పేద విద్యార్థులకు పలు సౌకర్యాలు కల్పిస్తున్నారు మండలంలోని ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఎన్నారై గంజి జితేందర్‌రెడ్డి. గ్రామానికి చెందిన గంజి రాంరెడ్డి, కళావతి దంపతుల చిన్న కుమారుడైన గంజి జితేందర్‌రెడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. పది సంవత్సరాల క్రితం అమెరికాలోని ఎన్‌యాకోలీస్ స్టేట్‌లో దంపతులిద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. కొంత మంది ఎన్నారైల ద్వారా జితేందర్‌రెడ్డి డీఎస్ఎఫ్(డిస్ట్రిక్ ఫర్ ఎన్నారై ఫౌండేషన్)ఆధ్వర్యంలో ఇనుగుర్తి జెడ్పీఎస్ఎస్‌లో ఇప్పటికే బాలురకు ఏడు గదుల మరుగుదొడ్లను నిర్మించారు. ప్రస్తుతం బాలికలకు రూ.3లక్షలతో మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. పాఠశాలలో రూ.25వేలతో గ్రంథాలయాన్ని, డిజిటల్ ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌ఈడీ టీవీలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వ నిధులతో పాటు కొంత నిధులు సమకూర్చి అందజేశారు.

పెద్దముప్పారం జెడ్పీఎస్ఎస్ కోసం..

దంతాలపల్లి(డోర్నకల్): మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో 50ఏళ్లుగా కొనసాగుతున్న జెడ్పీఎస్ఎస్‌లో చదువుకున్న వారిలో 13 మంది ఎన్‌ఆర్‌ఐలు ఉన్నారు. వారంతా తమవంతుగా పాఠశాలలో సౌకర్యాల కల్పనకు సాయం చేస్తున్నారు. ఇంజమూరి రేణుక వివాహానంతరం భర్త శ్రీనివాస్‌తో ఇంగ్లండ్‌లో స్థిరపడింది. రూ.60వేలతో పాఠశాలలో గ్రంథాలయ ఆధునీకరణ, రూ.40వేలతో ప్రొజెక్టర్ బహూకరించారు. రూ.12వేల మంచినీటి పైపులైన్ వేయించారు. అమెరికాలో ఐటీ ఉద్యోగం చేస్తున్న పెండ్లి వెంకటేశ్వర్లు పాఠశాలలో సైన్స్‌ల్యాబ్‌కు రూ.50వేలతో పరికరాలను అందించారు. అమెరికాలో స్థిరపడిన రామగిరి వెంకటేశ్వర్లు రూ.40వేల విలువైన మరో ప్రొజెక్టర్ అందించారు. విద్యార్థులందరికీ రూ.30వేల విలువైన స్టీల్ భోజన ప్లేట్లు, గ్లాసులు బహూకరించారు.



పెద్దముప్పారం జెడ్పీఎస్ఎస్‌లో ఆధునీకరించిన గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఎన్‌ఆర్‌ఐ రేణుక (ఫైల్)